Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మనసేత్రం

Follow

పేజీలు 10

శుక్రవారం, ఆగస్టు 22, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## 20 అడుగుల కాలువలోకి వైష్ణోదేవి బస్సు.. ఒకరు మృతి

సాంబా (జమ్ముకశ్మీర్): జమ్ముకశ్మీర్‌లోని సాంబా జిల్లాలోని జాత్వాల్ ప్రాంతంలో ఈరోజు(గురువారం )ఉదయం మాతా వైష్ణోదేవి క్షేత్రానికి యాత్రికులను తీసుకెళ్తున్న బస్సు 20 అడుగుల లోతైన కాలువలో పడిపోయింది. ఈ దుర్ఘటనలో ఒకరు మృతి చెందగా, మరో 40 మంది గాయపడ్డారు.





## విద్యా ప్రమాణాల మేరకే ఫీజుల పెంపు

హైదరాబాద్ : ఇంజినీరింగ్, వృత్తివిద్యా కాలేజీల్లో ఫీజుల పెంపుపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కళాశాలలు అందించే అకౌంట్స్‌తో పాటు ఆయా కళాశాల్లో విద్యా ప్రమాణాలను పరిగణలోకి తీసుకొని ఫీ జులు నిర్ధారించాలని నిర్ణయించింది. ఈ మేర కు ఫీజుల పెంపునకు సంబంధించిన నిబంధన ల్లో మార్పులు చేస్తూ గురువారం ప్రభుత్వం ఉ త్తర్వులు జారీ చేసింది. ఇంజినీరింగ్, వృత్తి వి ద్యా కళాశాలల్లో విద్యార్థుల హాజరు, ఫేషియల్ రికగ్నిషన్ అమలు, ఆధార్ ఆధారిత ఫీజుల చె ల్లింపులు సహా విద్యార్థులను పరిశోధనలవైపు ప్రోత్సహిస్తున్నారా అనే అంశాల్ని పరిగణలోకి తీసుకోనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. కాలేజీ లు నాణ్యమైన విద్య అందిస్తున్నాయా? ఆ కాలేజిల్లో విద్యార్థులకు ప్లేస్‌మెంట్స్ ఎలా ఉన్నా యి? అనే అంశాలపైనా దృష్టి సారించనుంది. జాతీయ, అంతర్జాతీయ ర్యాంకింగ్‌లు, ప్రభుత్వ నిబంధనలను ఏ మేరకు అమలు చేస్తున్నారనే అంశాలను పరిశీలించిన తర్వాతే కళాశాలల్లో ఫీజులను నిర్ధారించనున్నట్టు ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇంజినీరింగ్, వృత్తి విద్యా కాలేజీల్లో ఫీజుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఫీజు నిబంధనలకు సవరణలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. బోధనా ప్రమాణాలు, నిబంధనలు అమలు ఆధారంగా ఫీజుల పెంపునకు అనుమతి ఇచ్చింది. నాణ్యమైన బోధన, ప్లేస్‌మెంట్లు, విద్యార్థుల హాజరు, పరిశోధనలకు ప్రోత్సాహం ఆధారంగా ఫీజుల పెంపునకు పచ్చ జెండా ఊపింది. ఆధార్ ఆధారిత చెల్లింపులు, నిబంధనల అమలు ఆధారంగా ఫీజుల పెంపునకు అవకాశం కల్పించింది. అయితే ఈ ఏడాది పాత ఫీజులనే కొనసాగించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఫీజులు పెంచాలని కొన్ని కళాశాలలు హైకోర్టును

(మిగతా 2వ పేజీలో)

# అకాల వర్షాలతోనే కుంగింది

డిజైనింగ్ కానీ ఇంజనీరింగ్‌తో కానీ ఎలాంటి సంబంధం లేదు

జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నిబంధనలు పాటించలేదు

హైకోర్టులో కెసిఆర్ తరపు న్యాయవాది వాదనలు



హైదరాబాద్ : కాళేశ్వరం ప్రా జెక్టుపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక పూర్తిగా రాజకీయ ప్రేరేపితమని, అది తమకు రాజకీయంగా నష్టం చే కూర్చేలా తయారు చేసిందని మాజీ సిఎం కెసిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు తరపు న్యాయవాదులు గురువారం జరిగిన విచారణ సందర్భంగా ఆరోపించారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను రద్దు చేయాలని కోరుతూ, కేసీఆర్, హరీశ్‌రావు దాఖలు చేసిన పిటిషన్లపై గురువారం హైకోర్టులో వాడివేడిగా విచారణ జరిగింది. రెం డు పిటిషన్లను కలిపి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ బెంచ్ విచారించింది. ఐదు అంశాలను ప్రధానంగా పిటిషన ర్లు ప్రస్తావించారు. కాళేశ్వరం కమిషన్‌ను నియమిస్తూ గత ఏడాది ప్రభుత్వం జారీ చేసిన జీఓ ను కొట్టివేయాలని కోరారు. కమిషన్ విచారణ లో సందర్భంగా యాక్ట్ సెక్షన్ 8బి, 8సి నోటీసు లు తమకు ఇవ్వలేదని పేర్కొన్నారు. కమిషన్ ప్ర భుత్వానికి ఇచ్చిన నివేదికను తమకు ఎందుకు ఇవ్వలేదని పిటిషనర్ల తరపున వాదించిన సుప్రీంకోర్టు న్యాయవాది ఆర్యామ సుందరం ప్రశ్నించారు.

**కెసిఆర్ తరపు న్యాయవాది వాదనలు**

జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నిబంధనలు పాటించలేదని న్యాయవాది సుందరం తెలిపారు. నోటీసులు సరైన విధానంలో ఇవ్వలేదని వాదించారు. నివేదికను కూడా కెసిఆర్, హరీష్ రావుకు అందించలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్ళారు. పీసీ ఘోష్ కమిషన్ నివేదికను ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని ఆయన తెలిపారు. రాజకీయంగా నష్టం చేకూర్చేలా నివేదిక రూపొందించారని అన్నారు. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక

(మిగతా 2వ పేజీలో)



## 'తెలంగాణ ఇచ్చిన పార్టీ థర్డ్ గ్రేడ్ పార్టీనా?

::: మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



## బీఆర్ఎస్ మద్దతు అవసరం లేదు

::: కేంద్రమంత్రి కిషన్ కిషన్‌రెడ్డి

## రాజ్యాంగవ్యవస్థలు పనిచేయకుంటే ఆ పని కోర్టులే చేస్తాయి



న్యూఢిల్లీ: రాష్ట్రాల బిల్లులకు ఆమోదం తెలపడంపై గవర్నర్లకు, తనకు గడువు నిర్దేశిస్తూ సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పుపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సుప్రీంకోర్టు అభిప్రాయం కోరిన అంశంపై గురువారం సైతం రాజ్యాంగ ధర్మాసనం విచారణ కొనసాగింది. ఈ సందర్భంగా కేంద్రప్రభుత్వానుద్దేశిస్తూ పలు వ్యాఖ్యలు చేసింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్ సేథ్, జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ ఏఎస్ చందూ ర్కర్‌ల రాజ్యాంగ ధర్మాసనం ఈ అంశంపై వాదనలను ఆలకిస్తూ ఈ వ్యాఖ్యలుచేసింది. "రాజ్యాంగబద్ద సంస్థలు తమ విధులను నిర్వర్తించకుండా నిర్లక్ష్యవహించినా, రాష్ట్రాల శాసనసభలు ఆమోదించి పంపిన బిల్లులపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా గవర్నర్ నిష్క్రియాపరత్వం

(మిగతా 2వ పేజీలో)

## నాపై కక్ష గట్టారు.. ఎమ్మెల్సీ కవిత సంచలన లేఖ





## పార్లమెంట్ నిరవధిక వాయిదా

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు గురువారం నిరవధికంగా వాయిదా పడ్డాయి. నెలరోజుల ఈ సమావేశాలు ఆరంభం నుంచి కీలకమైన చర్చలకు వీల్లేకుండా, అత్యంత కీలకమైన దైనందిన ప్రజా సమస్యల ప్రస్తావన లేకుండా ముగిశాయి. సెషన్ జులై 21న ఆరంభం అయింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల సంబంధిత ఓటర్ల జాబితా సవరణల (సర్) అంశం ఆది నుంచి అంతం వరకూ వివాదాస్పదం అయింది. ఈ సర్ ప్రక్రియ ద్వారా పెద్ద ఎత్తున ఓట్లచోరీ జరిగిందని, దీనిపై ముందుగా చర్చ జరగాల్సిందేనని కాంగ్రెస్ సారథ్యంలో ఆప్ మినహా ఇతర పార్టీలు ఒక్కటిగా నిలిచి పట్టుపట్టాయి. అయితే ఎన్నికల సంఘం వ్యవస్థాగత అంశం. పైగా దీనిపై విచారణ ఇప్పుడు కోర్టు పరిధిలో ఉంది కాబట్టి ప్రస్తావన కుదరదని ప్రభుత్వం స్పష్టం చేయడంతో ఉభయ సభలు దాదాపుగా ప్రతి రోజు వాయిదా పడుతూ వచ్చాయి. సభ్యుల నినాదాలు, పరస్పర ఆరోపణల నడుమ చివరికి వాకౌట్ల మధ్యనే ప్రభుత్వం 14 బిల్లులను ప్రవేశపెట్టింది. వీటిలో 12 బిల్లులకు ఆమోదం దక్కింది. అత్యంత కీలమైన

(మిగతా 2వ పేజీలో)

## బీజేపీ, డీఎంకేలతో పొత్తు ప్రశ్నే లేదు

నటుడు, టీవీకే చీఫ్ విజయ్ వ్యాఖ్య

సీఎం స్టాలిన్‌కు పలు ప్రశ్నలు

మదురైలో జరిగిన సభకు భారీగా జనం





చెన్నై: సింహం ఎప్పటికీ సింహంగానే ఉంటుందని నటుడు, తమిళగ వెట్రి కళగం పార్టీ చీఫ్ విజయ్ స్పష్టం చేశారు. బీజేపీ, డీఎంకేలతో ఎన్నికల పొత్తు పెట్టుకోబోమని, ఆ రెండు పార్టీలు తమకు బద్ధ శత్రువులని విమర్శించారు. ఆత్మగౌరవంతోనే ముందుకు సాగుతామన్నారు. తమిళనాడులోని మదురైలో గురువారం జరిగిన పార్టీ రెండో మహాసభకు పెద్ద ఎత్తున జనం హాజరయ్యారు. 2026లో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు మద్దతు కూడగట్టుకోవడమే లక్ష్యంగా ఏర్పాటైన ఈ సభలో ఆయన ప్రసంగించారు. తమ రాజకీయ శత్రువు డీఎంకే కాగా, సైద్ధాంతిక శత్రువు బీజేపీ అని పేర్కొన్నారు. టీవీకే ఎవరికీ భయపడదు, మాఫియా వ్యాపారాలు చేయదు అని

(మిగతా 2వ పేజీలో)



## దక్షిణాదికి న్యాయం చేయండి

### నిర్మలా సీతారామన్‌తో భట్టి విక్రమార్క భేటీ

హైదరాబాద్ : తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు తదితర దక్షిణ రాష్ట్రా లు దేశ ఆదాయానికి గణనీయంగా సహకరిస్తున్నప్పటికీ, జాతీయ ఆదాయంలో వాటి వా టాకు తగిన విధంగా నిధుల పంపిణీ జరగ డం లేదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆందోళన వ్యక్తం చేసారు. తమకు జరిగే అ న్యాయాన్ని భర్తీ చేసేందుకు ప్రస్తుతం అమలులో ఉన్న పరిహార సెస్సు కొనసాగించి, దా నివల్ల సమకూరే మొత్తాన్ని పూర్తిగా ఆయా రాష్ట్రాలకు ఇవ్వాలని ప్రతిపాదించారు. జీఎస్ టి కౌన్సిల్ ఏర్పాటు చేసిన గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్‌లలో సభ్యుడైన భట్టి విక్రమార్క, గురువా రం

(మిగతా 2వ పేజీలో)

వాయిస్ టుడే

శుక్రవారం, ఆగస్టు 22, 2025

# అకాల వర్షాలతోనే కుంగింది

రూపొందించిందన్నారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని కోర్టును కోరారు. ఎలాంటి ఆధారాలు లేకుండా బీఆర్ఎస్‌ను అప్రతిష్ఠపాలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని పిటిషనర్ తరుపు న్యాయవాది పేర్కొన్నారు. రాజకీయ వ్యూహంతోనే జస్టిస్ ఘోష్ కమిషన్ నియామకం జరిగిందని వెల్లడించారు. నిజం ధనలకు విరుద్ధంగా కమిషన్ నివేదిక రూపొందించిందని వివరించారు. దురదృష్టవశాత్తూ వివిధ కారణాలతో మేడిగడ్డ బ్యారేజ్ ఒక పిల్లర్ కుంగిందని, అదికూడా వర్షాకాలంలో అకాల వర్షాల కారణంగా కుంగిందని తెలిపారు. కుంగిపోవడానికి డిజైనింగ్ కానీ ఇంజనీరింగ్‌తో కానీ ఎలాంటి సంబంధం లేదని పిటిషనర్ల న్యాయవాది స్పష్టం చేశారు. నివేదిక కాపీలను తమకు అందజేయకుండా మీడి యాకు అందజేయడంలో దురుద్దేశం కూడుకున్నదని కోర్టుకు వివరించారు. రాజకీయ కారణాలతో ప్రజల్లో తమ పరువును అప్రతిష్ఠపాలు చేయాలని చూస్తున్నారని అన్నారు. ఒకవేళ ఏదైనా ఎంక్వైరీ కమిషన్ లో వ్యక్తి పై ఆరోపణలు ఉంటే సెక్షన్ 8 బి నోటీస్ ఇవ్వాలి. కమిషన్ ఎంక్వైరీ యాక్ట్ సెక్షన్ 8బి, 8సి నోటీసులు ఇవ్వలేదని, ఎలాంటి కాపీ తమకు ఇవ్వకుండానే జూలై 31 న ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిందని కోర్టుకు వివరించారు. ప్రభుత్వం 600 పేజీల రిపోర్ట్ ను స్టడీ చేసి బ్రీఫ్ రిపోర్ట్ ఇవ్వాలని త్రీ మెన్ కమిటీ వేసిందని, వాళ్ళు ఇచ్చిన 60 పేజీల రిపోర్ట్ కూడా మాకు ఇవ్వలేదని కోర్టుకు తెలిపారు. మొత్తం రిపోర్ట్ కాకుండా 60 పేజీల రిపోర్ట్ మాత్రమే వెబ్‌సైట్‌లో అప్లోడ్ చేశారని వెల్లడించారు. ప్రభుత్వ వెబ్ సైట్ లో 60 పేజీల రిపోర్ట్ ను డౌన్లోడ్ చేసుకున్నామని చెప్పారు. దీని మీద ముఖ్యమంత్రి సహా మంత్రులు మీడియా సమావేశాలు ఏర్పాటు చేశారని, పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ కూడా ఇచ్చారన్నారు. అన్ని మీడియాల్లో కమిషన్ రిపోర్ట్ ను డిస్ ప్లే కూడా చేశారని, తమకు ఎలాంటి 8బీ నోటీస్ ఇవ్వలేదు కాబట్టి ఈ నివేదిక చెల్లదని సుందరం వాదించారు. ఈ నివేదిక ను అడ్డం పెట్టుకుని అనేక చర్యల కు పాల్పడే అవకాశం ఉందని, కమిషన్ నివేదికతో తన క్లయింట్ మీద చర్యలు తీసుకునేలా ప్రభుత్వం వ్యవహరించే వచ్చని, లీగల్ గా కూడా ప్రభుత్వం ముందుకు వెళ్ళే అవకా శం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. పై కారణాలతో ఈ కమిషన్ నివేదికను పూర్తిగా కొట్టివేయాలి అని న్యాయవాది సుందరం కోరారు. పిటిషనర్ల తరఫు వాదనల అనంతరం నివేదిక ప్రతిని పిటిషనర్లకు ఎందుకు ఇవ్వలేదని హైకోర్టు ధర్మాసనం ప్రభుత్వాన్ని ప్రశ్నల వర్షం కురిపించగా, ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ (ఏజీ) సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపించారు.పిటిషనర్లు అసెంబ్లీలో సభ్యులే కదా నివేదిక వారికి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించింది. నివేదికను గోప్యంగా ఉంచాలనుకుంటే, అలాంటప్పుడు ఎందుకు బ యట పెట్టారని హైకోర్టు ప్రశ్నించింది.సీఎం నిర్వహించిన మీ డియా సమావేశంలో జర్నలిస్టులకు 60 పేజీల నివేదిక అంద జేశారని సుందరం కోర్టు దృష్టికి తీసుకువెళ్లారు. కోర్టుకు సమ ర్పించిన ప్రతులు సరిగ్గా కనిపించడం లేదని హైకోర్టు పేర్కొం ది. నివేదిక ప్రతులు సరిగ్గా కనిపించేలా ఇచ్చిన తర్వాతనే విచారణ చేస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ కేసు ప్రాధాన్యత దృష్ట్యా ఈరోజే విచారణ కొనసాగించాలని కెసిఆర్ తరుపు న్యాయవాది సుందరం కోరారు. కమిషన్ తరఫున అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపించగా,. జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక అధికారికంగా విడుదల చేశారా? అని అడ్వకేట్ జనరల్‌ను హైకోర్టు ప్రశ్నించింది. హైకోర్టు సూటిగా ప్రభుత్వాన్ని మూడు ప్రశ్నలు వేసింది.



నివేదిక కాపీను పబ్లిక్ డొమైన్లో పెట్టారా..? పిటిషనర్లకు 8బీ కింద నోటీసులు ఇచ్చారా? లేదా..? కమిషన్ నివేదిక ప్రస్తుత పరిస్థితి ఏంటి..? అని ప్రశ్నించింది. తాము 8బీ కింద నోటీస్ ఇచ్చినట్లు అడ్వకేట్ జనరల్ వివరించారు. సెక్షన్ మెన్షన్ చేయనంత మాత్రాన అది 8 బీ నోటీస్ కాదంటే ఎలా అని అడ్వకేట్ జనరల్ ప్రశ్నించారు. ఈ నివేదికపై అసెంబ్లీలో ప్రభుత్వం చర్చించకు పెట్టనుందని పేర్కొన్నారు. దానిని సభలో చర్చించాల్సిందేనని అడ్వకేట్ జనరల్ పేర్కొంటూ, కిరణ్ బేడి కేసుకు ఈ కేసుకు తేడాలు ఉన్నాయని గుర్తు చేసారు. కాళేశ్వరం రిపోర్టును తాము ఎక్కడా పబ్లిక్ డొమైన్లో పెట్టలేదని అడ్వకేట్ జనరల్ కోర్టుకు తెలిపారు. అసెంబ్లీలో చర్చించాకే పబ్లిక్ డొమైన్లో పెడతామని తెలిపారు. కౌంటర్లో మరిన్ని వివరాలు పొందపరుస్తామని చెప్పారు. ఈ దశలో కమిషన్ నివేదికపై ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయొద్దని హై కోర్టుకు ఏజీ విజ్ఞప్తి చేసారు. అసెంబ్లీలో ఈ నివేదికపై చర్చిం చాక తదుపరి విచారణ చేపట్టాలని అడ్వకేట్ జనరల్ ధర్మాస నాన్ని కోరారు. కమిషన్ నివేదిక ప్రస్తుతం ఏ దశలో ఉందని హైకోర్టు అడ్వకేట్ జనరల్‌ను ప్రశ్నించింది. ప్రజాధనం దుర్వి నియోగాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కమిషన్ను ప్రభుత్వం నియమించిందని ఏజీ వివరించారు. కమిషన్ నివేదికను మంత్రులకు సులభంగా అర్థం కావడానికి సంక్షిప్తంగా 60పేజీల నివేదిక రూపొందించి ఇచ్చినట్టు అడ్వకేట్ జనరల్ తెలిపారు. 60పేజీల నివేదిక ఆధారంగా ఘోష్ కమిషన్ నివేదికను కేబినెట్ ఆమోదించినట్టు ఏజి వివరించారు. అసెంబ్లీలో చర్చించి తదుపరి చర్యలు తీసుకునేలా కేబినెట్ నిర్ణయం తీసుకుందని ఏజీ వివరించారు. అసెంబ్లీలో చర్చించే వరకు ఈ పిటిషన్ల విచారణ చేపట్టవద్దని ఏజీ కోరారు. ఈ పిటీషన్లపై కౌంటర్ దాఖలు చేయడానికి సమ యం కావాలని ఏజీ కోరారు. సెక్షన్ 8బీ కింద నోటీసులు ఇవ్వలేదని పిటీషనర్లు తప్పుపట్టడం చెల్లదని ఏజీ పేర్కొ న్నారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను ఎప్పుడు అసెంబ్లీలో ప్రవేశ పెడుతారని హైకోర్టు ప్రశ్నించింది. ఈ నివేదికపై చర్యలు తీసుకున్నాక అసెంబ్లీలో పెడతారా..? లేక ప్రవేశపెట్టకముందే చర్యలు తీసుకుంటారా? అని ప్రశ్నించింది. ఆ సమాచారం లేదని ఏజీ కోర్టుకు తెలిపగా, ఆ విషయం తెలుసుకోండని అని సూచిస్తూ, విచారణను శుక్రవారానికి వాయిదా వేస్తున్నట్టు ధర్మాసనం ప్రకటించింది.

## రాజ్యాంగవ్యవస్థలు పనిచేయకుంటే ఆ పని కోర్టులే చేస్తాయి



చూపినా సరే తాము చేతులు కట్టుకుని కూర్చోవాలా?" అని కేంద్ర తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను సూటిగా ప్రశ్నించింది. దీనిపై మెహతా బదులిచ్చారు. "అసెంబ్లీలు ఆమోదించి పంపిన బిల్లులపై ఎటూ తేల్చకుండా గవర్నర్ వాటిని అలాగే తనవద్దే అట్టిపెట్టుకుంటే అలాంటి సందర్భాల్లో రాష్ట్రాలే రాజకీయ పరిష్కారాలను వెతకాలి. అంతేగానీ న్యాయస్థానాల నుంచి పరిష్కారాలను ఆశించకూడదు. సమస్య పరిష్కారానికి సంప్రతింపుల మార్గంలో వెళ్లాలి. చర్చలకే తొలి ప్రాధాన్యత దక్కాలి" అని అన్నారు. దీనిపై జస్టిస్ సూర్యకాంత్ జోక్యంచేసుకున్నారు. " మీరన్నట్లు చర్చలకు సిద్ధపడకుండా ఏదైనా రాష్ట్రంలో ప్రభుత్వం మా వద్దకొస్తే మేమేం చేయాలి?" అని ప్రశ్నించారు. దీనికి బదులుగా మెహతా.. " ఇలాంటి సందర్భాల్లో ప్రతి ఒక్క ముఖ్యమంత్రి కోర్టులను ఆశ్రయిస్తారని నేను అనుకోవట్లేను. సీఎం తొలుత ఆ గవర్నర్‌తో భేటీ కావాలి. అప్పుడా గవర్నర్ ప్రధానమంత్రిని, రాష్ట్రపతిని కలిసి వారి సలహాలు, సూచనలతో పరిష్కారాలు వెతుకుతారు. కొన్ని సార్లు టెలిఫోన్ సంభాషణలు కూడా సమస్యలను సద్దుమణిగేలా చేశాయి" అని అన్నారు. " సమస్యల పరిష్కారానికి కొన్ని దశాబ్దాలుగా ఇదే విధానాన్ని అవలంభిస్తున్నారు. ఇది కూడా సాధ్యంకాకపోతే తొలుత ప్రతినిధి బృందం రంగంలోకి దిగి గవర్నర్, రాష్ట్రపతితో చర్చలు జరుపుతుంది. కొన్ని సార్లు మధ్యవర్తిత్వం కూడా పనిచేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వాలు, గవర్నర్ మధ్య సఖ్యత కోసం రాజనీతిజ్ఞత అనేది బాగా అక్కరకొస్తుంది" అని మెహతా వాదించారు. దీనిపై సీజేఐ గవాయ్ స్పందించారు. " ఈ ప్రక్రియలో ఏదైనా తప్పు జరిగితే ప్రత్యామ్నాయంఉండాలి కదా. రాజ్యాంగానికి పరిరక్షకులుగా కోర్టులున్నాయి. అందుకే ఇలాంటి ప్రత్యామ్నాయాన్ని సైతం రాజ్యాంగానికి ఆపాదించేలా ఉండాలి" అని ఆయన అన్నారు. దీనిపై మెహతా మాట్లాడారు. " ఏదైనా అంశాన్ని మనకు అనుగుణంగా ఆపాదించుకోవడం వేరు. రాజ్యాంగానికి సరిపోయేలా చూడడం వేరు. రాజ్యాంగబద్ధ సంస్థలతో ఏదైనా అంశాన్ని పరిష్కరించుకోవాలన్న సందర్భాల్లో కొంత వెసులుబాట్లు కల్పించాలి" అని అన్నారు.


## దక్షిణాదికి న్యాయం చేయండి

ఢిల్లీలో మాట్లాడుతూ జీఎస్‌టి ప్రవేశపెట్టి న సమయంలో రాష్ట్రాల వార్షిక వృద్ధి రేటు 14 శాతంగా ఉండటంతో, వార్షికంగా 14 శాతం వృద్ధి కలుగుతుందని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. వృద్ధి రేటులో లోటును పూరించడానికి, రాష్ట్రాలు స్థిరంగా 14శాతం వృద్ధిని సాధించేందుకు, మొదటి 5 సంవత్సరాల పాటు జీఎస్టీ పరిహారం అందించే విధానం అమలులోకి వచ్చిందని వివరించారు. అయితే, ఇప్పటి వరకు 14శాతం వృద్ధి స్థిరపడలేదని, ప్రస్తుతం రాష్ట్రాల వార్షిక వృద్ధి కేవలం 8 నుంచి 9శాతం మధ్యలోనే ఉందని తెలిపారు. జీఎస్టీ రేట్ల సరళీకరణ, పన్ను భారం తగ్గించడం ఆహ్వానించదగ్గదే అయినప్పటికీ, రాష్ట్రాల ఆదాయాలు క్షీణించకుండా రక్షించే చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.లేకపోతే, పరిహార సెస్సును రద్దు చేసి, సిగరెట్లు, మద్యం, విలాస వస్తువుల వంటి 'సిన్' లేదా లగ్జరీ ఉత్పత్తులపై జీఎస్టీ రేట్లు ప్రస్తుత స్థాయికి పెంచి, అదనంగా లభించే ఆదాయాన్ని రాష్ట్రాలకు కేటాయించాలన్నారు. దీనివల్ల సాధారణ పన్ను చెల్లింపుదారులపై భారం తగ్గడంతో పాటు, పేద, మధ్యతరగతి సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల అభివృద్ధి ప్రాజెక్టులను రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతంగా కొనసాగించగలదని పేర్కొన్నారు. జీఎస్‌టి ప్రవేశపెట్టిన సమయంలో రాష్ట్రాల వార్షిక వృద్ధి రేటు 14 శాతంగా ఉండటంతో వార్షికంగా 14 శాతం వృద్ధి కలుగుతుందని హామీ ఇచ్చారని, కానీ ఇప్పటి వరకు 14 శాతం వృద్ధి స్థిరపడలేదన్నారు. ప్రస్తుతం రాష్ట్రాల వార్షిక వృద్ధి కేవలం 8 నుంచి 9 శాతం మధ్యలోనే ఉందని తెలిపారు. జీఎస్‌టి సంస్కరణలలో భాగంగా రేట్ రేషనలైజేషన్ ప్రతిపాదనకు మద్దతు తెలిపినా దానికి సరైన పరిహార యంత్రాంగం ఉండాలని భట్టి విక్రమార్క సూచించారు. లేనిపక్షంలో, పేద, మధ్యతరగతి ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, రాష్ట్ర ప్రజల కోసం చేపడుతున్న మౌలిక వసతుల ప్రాజెక్టులు దెబ్బతింటాయని హెచ్చరించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భేటీ అయ్యారు. గురువారం ఢిల్లీలో పార్లమెంట్ లో నిర్మలా సీతారామన్ ను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక సంబంధిత అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో భట్టి విక్రమార్క తో పాటు తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు మల్లు రవి, బలరాం నాయక్, రామసహాయం రఘురాం రెడ్డి ఉన్నారు.

## బీజేపీ, డీఎంకేలతో పొత్తు ప్రశ్నే లేదు

వ్యాఖ్యానించారు. తమిళనాడు బలం మొత్తం మనతోనే ఉంది. ఫాసిస్ట్ బీజేపీ, విషపూరిత డీఎంకేకి వ్యతిరేకంగా పోరాడుదాం అంటూ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. 'సింహం ఎప్పుడూ ప్రత్యేకమే. దాని గర్జన 8 కిలోమీటర్ల మేర ప్రతిధ్వనిస్తుంది. వేటకు మాత్రమే బయటకు వస్తుంది. అడవిలో నక్కలు చాలానే ఉంటాయి. సింహం మాత్రం ఒక్కటే. అదే అడవికి రాజు. ఇదే మా స్పష్టమైన ప్రకటన'అని విజయ్ పేర్కొన్నారు. మిస్టర్ నరేంద్ర దామోదర దాస్ మోదీ జీ అంటూ అని సంబోధించిన విజయ్..తమిళనాడు ప్రజల ఆకాంక్షలను బీజేపీ పట్టించుకోవడం లేదన్నారు. అరెస్టయిన తమిళ జాలర్లను విడిపించాలి..కచ్చతీవును తిరిగి స్వాధీనం చేసుకోవాలి, నీట్‌ను రద్దు చేయాలని ఆయన డిమాండ్లు వినిపించారు. బీజేపీది బానిసల కూటమి అని విమర్శలు ఎక్కుబెట్టారు. ఆర్ఎస్ఎస్‌కు బీజేపీ బానిస అని, బీజేపీకి అనేక రాష్ట్ర పార్టీలు బానిసలుగా మారి మైనారిటీ ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నాయని ఎద్దేవా చేశారు. ఆ బానిసలలో ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ టీవీకే ఉండబోదని స్పష్టం చేశారు. అదేవిధంగా, మైడియర్ అంకుల్ అంటూ సీఎం స్టాలిన్‌ను ఉద్దేశించి విమర్శలను ఎక్కుపెట్టారు. మహిళలకు నెలకు రూ.వెయ్యి ఇస్తే సరిపోతుందా? వాళ్ల రోదనలు వినిపించడం లేదా? పరంధూర్ ఎయిర్‌పోర్టుతో భూములు కోల్పోయిన రైతులు, మత్స్యకారుల ఆవేదన ఆలకించారా? మనస్సాక్షి ఉంటే సమాధానం ఇవ్వండని సవాల్ విసిరారు. మైడియర్ అంకుల్ వినిపిస్తుందా ప్రజా గళం? త్వరలో ప్రజల్లోకి వెళ్తున్నా. మనస్సు విప్పి మాట్లాడుతా..ఇక తమరికి నిద్ర కరువైనట్టే అని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలోని మొత్తం 234 స్థానాలలో తానే అభ్యర్థి అని, తనను ఆదరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ ఇచ్చిన పార్టీ థర్డ్ గ్రేడ్ పార్టీనా?: మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



హైదరాబాద్: భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన కాంగ్రెస్ పార్టీని థర్డ్ గ్రేడ్ పార్టీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడటం ఆయన అహంకారానికి నిదర్శమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విమర్శించారు. తెలంగాణ ఇచ్చిన పార్టీ కూడా కాంగ్రెసేనని, మీకు థర్డ్ గ్రేడ్ పార్టీలా కనిపిస్తుందా? అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎటువంటి పార్టీనో మీ తండ్రి కేసీఆర్‌ను అడిగితే చెబుతారన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ దగ్గర గ్రూఫ్ ఫోటో దిగింది మర్చిపోయారా? అని మంత్రి కోమటిరెడ్డి నిలదీశారు. 'మా పార్టీ పెట్టిన ఉపరాష్ట్రపతి అభ్యర్థిని దేశం మొత్తం హర్షిస్తుంది. సుదర్శన్ రెడ్డి సుప్రీంకోర్టు జడ్జిగా ఉంటూనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం గళం ఎత్తిన న్యాయ కోవిదుడు. తెలంగాణ బిడ్డ ఉప రాష్ట్రపతి అవ్వడం మీకు ఇష్టం లేదు..మీ తెలంగాణ వాదం పై సందేహాలు తలెత్తుతున్నాయి. తెలంగాణ బిడ్డను వ్యతిరేకించిన మిమ్మల్ని తెలంగాణ ప్రజలు క్షమించరు. లక్షల కోట్ల అవినీతి చేసి ఆ డబ్బు ఉందని కళ్ళు నెత్తికెక్కి కాంగ్రెస్ పై మాట్లాడుతున్నావ్. అహంకారపూరితమైన మాటలు ఇక మాట్లాడకు. దేశం కోసం త్యాగం చేసిన గాంధీ కుటుంబం పై చులకనగా మాట్లాడడం..అమెరికాలో చదివిన మీ విజ్ఞతకు వదిలేస్తున్న. నాడు ప్రపంచలోనే ద బెస్ట్ పిఎం అనిపించుకున్నారు రాజీవ్ గాంధీ. రాజకీయంతో సంబంధం లేకుండా దేశ ఐక్యత కోసం భారత్ జోడో యాత్ర చేశారు రాహుల్ గాంధీ. యూరియా ఎందుకు రావట్లేదో అంత మాత్రం తెలియదా?, కేంద్రం ఇవ్వాల్సింది ఇవ్వకుండా చేస్తుంటే అది మాట్లాడక పోగా.. అజ్ఞానంతో మాట్లాడుతున్నావ్' అని ప్రశ్నించారు.



## పార్లమెంట్ నిరవధిక వాయిదా

బిల్లులు కూడా ఆమోదం పొందాయి. దేశంలో ఆన్‌లైన్ గేమ్స్, సంబంధిత యాప్స్‌పై నిషేధ బిల్లు , సముద్ర జలాల రవాణా సంబంధిత బిల్లు ఆమోదం పొందాయి. రెండు సభలలోనూ సర్ ఎటువంటి చర్చకు వీలులేకుండా అజెండాలకు అడ్డం పడింది. గురువారం చివరి రోజున ఉదయం 11 గంటలకు ముందుగా లోక్‌సభ ఓ సారి సర్ అంశంపైనే వాయిదా పడింది. తరువాత 12 గంటకు కూడా ఇదే పరిస్థితి సాగింది. మధ్యాహ్నం తరువాత స్పీకర్ ఓం బిర్లా లాంఛనపూర్వకంగా ఈ సెషన్ ముగింపు ప్రసంగం చేసి తరువాత సభ నిరవధిక వాయిదా విషయాన్ని ప్రకటించారు. ఇక ఎగువసభ రాజ్యసభ కూడా చివరి రోజున కూడా సర్ వివాదంపై గందరగోళం నడుమ నిరవధికంగా వాయిదా పడింది. సభలో అంతకు ముందు గందరగోళం నడుమ ఎటువంటి చర్చ లేకుండానే ఆన్‌లైన్ గేమ్స్ నిషేధం బిల్లు ఆమోదం పొందింది. పలు కీలక విషయాలపై చర్చకు వీల్లేకుండా పోయిందని ఇది బాధాకరం అని రాజ్యసభ ఉపాధ్యక్షులు హరివంశ్ ఆవేదన వ్యక్తం చేశారు. సభ ఈ విధంగా సాగినందుకు బాధపడుతూ నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు తెలిపారు.

## బీఆర్ఎస్ మద్దతు అవసరం లేదు

### ::: కేంద్రమంత్రి కిషన్ కిషన్‌రెడ్డి

ఢిల్లీ: ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతు బీజేపీకి అవసరం లేదన్నారు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి. బీఆర్ఎస్ మద్దతు బీజేపీకి ఇవ్వాలని తాము అడగలేదున్నారు. ఇదే సమయంలో పార్లమెంట్‌లో కేంద్రం తెచ్చిన మూడు బిల్లుల విషయంలో ఇండియా కూటమి వ్యవహరించిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ బిల్లులకు కాంగ్రెస్ ఎందుకు భయపడుతోందని ప్రశ్నించారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. కొందరు నాయకులు బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నారు. దీంతో కేంద్ర ప్రభుత్వం నైతిక విలువలను కాపాడేందుకు రాజ్యాంగ సవరణ తీసుకువస్తోంది. ఇందు కోసం లోక్‌సభలో బిల్లు పెట్టాం. దీన్ని ఏకపక్షంగా తీసుకురావాలని అనుకోవడంలేదు. ఈ బిల్లుపై చర్చ జరపాలని జేపీసీకి పంపాం. లోక్‌సభలో పెట్టిన బిల్లు వల్ల దోచుకున్న వారికి కొంత బాధ కలుగుతోంది. కాంగ్రెస్ పార్టీకి ఎందుకు బాధ కలుగుతుందో అర్థం కావడం లేదు. భవిష్యత్తులో జరిగే 3 రాష్ట్రాల ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోరంగా ఓటమి చెందుతుంది. లోక్‌సభలో నిన్న కాంగ్రెస్ కూటమి తీరు దుర్మార్గం. తీవ్రమైన నేరాలపై అరెస్ట్ అయితే ప్రధాని, సీఎం, మంత్రులు పదవీచ్యుతులయ్యే విధంగా బిల్లు తెచ్చాం. రాజకీయాలతో సంబంధం లేని బిల్లు ఇది. కాంగ్రెస్ పార్టీ ఈ బిల్లుకు ఎందుకు భయపడుతోంది. గుమ్మడి కాయల దొంగ అంటే భుజాలు తడుముకొన్నట్లు కాంగ్రెస్ పరిస్థితి ఉంది. కోర్టు తీర్పు తర్వాతే అమిత్ షా ఎన్నికల్లో పోటీ చేశారు. నైతిక విలువలు కట్టుబడి నాడు అమిత్ షా రాజీనామా చేశారు. ఆరోపణలు వచ్చినప్పుడు స్వచ్ఛందంగా పదవి నుంచి తొలగి పోవాలి. జేపీసీ ముందు అగ్ని పరీక్ష జరగాలి. ఢిల్లీ మద్యం కుంభకోణంలో అరవింద్ కేజ్రీవాల్ ఆరు నెలలుగా పైగా జైలులో ఉన్నప్పుడు అక్కడే అధికారులతో రివ్యూ మీటింగ్‌లు పెట్టారని విమర్శించారు. జైలు నుంచే పాలన చేసి.. ప్రభుత్వ యంత్రాంగాన్ని భ్రష్టు పట్టించారన్నారు. తమిళనాడులో మంత్రి సెంథిల్ బాలాజీ జైలు కెళ్లినా రాజీనామా చేయలేదని తెలిపారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ మద్దతుపై మాట్లాడుతూ.. ఉపరాష్ట్రపతి ఎన్నికలో మాకు బీఆర్ఎస్ మద్దతు అవసరం లేదు. వాళ్ళ మద్దతు ఎవరు అడిగారు. మేం అడగలేదు. 50వేల మెట్రిక్ టన్నుల యూరియా తెలంగాణకు పంపుతున్నాం. తమిళనాడు పోర్టు నుంచి రవాణా జరుగుతుంది. ఇఫ్కో నుంచి 15 వేల మెట్రిక్ టన్నుల యూరియా తెలంగాణకు వస్తుంది. తెలంగాణలో యూరియా లేదు అని మంత్రుల ప్రకటన వల్లే చాలా మంది స్టాక్ పెట్టుకున్నారు. ఈ సమస్యకు మంత్రుల ప్రకటనలే కారణం. దిగుమతుల సమస్యల వల్ల యూరియా కొంత ఆలస్యం జరిగింది' అని చెప్పుకొచ్చారు.

## విద్యా ప్రమాణాల మేరకే ఫీజుల పెంపు

ఆశ్రయించగా కాలేజీల ఫీజుల నిర్ధారణ కోసం సమర్పించిన ప్రతిపాదనలపై ఆరు వారాల్లో నిర్ణయం తీసుకుని ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని టీఏఎఫ్ఆర్సీకీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి, మెంబర్ సెక్రటరీగా ఆచార్య శ్రీరాం వెంకటేష్‌తో పాటు మరో ఆరుగురిని సభ్యులుగా ప్రభుత్వం ఓ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఇతర రాష్ట్రాల్లో విధానాలను పరిశీలించి సిఫారసులు చేసింది. వీటి ఆధారంగా ఫీజు నిబంధనలకు సవరణకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. కాగా రాష్ట్రంలో ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఇంజినీరింగ్‌తో పాటు అన్ని ఉన్నత విద్యా కోర్సులకు గతంలో ఉన్న ఫీజులే అమలు కానున్నాయి. ఎప్‌సెట్ సహా లాసెట్, ఎడ్‌సెట్, పీజీఈసెట్, ఐసెట్, పీఈసెట్‌ల కౌన్సెలింగ్ గత ఏడాది ఫీజులతోనే నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. దీనిని బట్టి బీటెక్, బీఫార్మసీ, ఎంఫార్మసీ, ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం, బీఈడీ, ఎంటెక్, ఎంబీఏ, ఎంసీఏ, బీపీఎడ్, డీపీఎడ్ తదితర కోర్సుల్లో ప్రవేశాలకు పాత ఫీజులే వర్తించనున్నాయని సమాచారం.

## నాపై కక్ష గట్టారు.. ఎమ్మెల్సీ కవిత సంచలన లేఖ

హైదరాబాద్: సింగరేణి కార్మికులకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బహిరంగ లేఖ రాశారు. బీఆర్ఎస్ ఆఫీస్‌లో టీబీజీకేఎస్ ఎన్నిక కార్మిక చట్టాలకు విరుద్ధం. రాజకీయ కారణాలతోనే టీబీజీకేఎస్ ఎన్నిక. కొందరు నాపై కుట్రలు చేస్తున్నారు" అంటూ కవిత మండిపడ్డారు. "గతంలో కేసీఆర్‌కు రాసిన లేఖలు లీక్ చేసి కుట్రలు చేశారు. పార్టీ వ్యవహారాలను ప్రశ్నిస్తే నాపై కక్షగట్టారు. కుట్రదారులే నన్ను వివిధ రూపాల్లో వేధిస్తున్నారు" అంటూ కవిత చెప్పుకొచ్చారు. "తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) గౌరవాధ్యక్షురాలిగా పదేళ్ల పాటు మీకు సేవ చేసుకునే అవకాశం నాకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నాను. ..ఈ పదేళ్ల కాలంలో టీబీజీకేఎస్ గౌరవాధ్యక్షురాలిగా ప్రతి కార్మిక కుటుంబంలో ఒక సోదరిగా మీకు సేవలందించాను. టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన కొప్పుల ఈశ్వర్‌కు శుభాకాంక్షలు. కార్మిక చట్టాలకు విరుద్ధంగా పార్టీ ఆఫీస్‌లో ఈ ఎన్నిక నిర్వహించడం సాంకేతికంగా తప్పా, ఒప్పా అనే అంశాలను పక్కన పెడితే రాజకీయ కారణాలతోనే ఈ ఎన్నిక జరిగినట్టుగా తెలుస్తోంది" అంటూ లేఖలో కవిత పేర్కొన్నారు. కాగా, కవితకు బీఆర్ఎస్ హైకమాండ్ షాకిచ్చిన విషయం తెలిసిందే. టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షుడి పదవిని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు అప్పగించిన సంగతి తెలిసిందే. ఇన్నాళ్లు ఆ యూనియన్ గౌరవ అధ్యక్షురాలిగా ఉన్న కవితను కాదని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మారింది. దీనిపై ఎమ్మెల్సీ కవిత స్పందిస్తూ.. గురువారం ఉదయం సింగరేణి కార్మికులకు బహిరంగ లేఖ రాశారు.

# సీనియర్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం అమలు చేయాలి

## - కేంద్ర ప్రభుత్వానికి సీనియర్ జర్నలిస్టుల ఫెడరేషన్ డిమాండ్



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- దేశవ్యాప్తంగా సీనియర్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం అమలు చేయాలని సీనియర్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్ జే ఎఫ్ఐ) కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. కేరళలోని తిరవనంతపురంలో జరిగిన మూడు రోజుల సీనియర్ జర్నలిస్టుల జాతీయ సమావేశాల్లో సీనియర్ జర్నలిస్టుల సమస్యలపై చర్చించిన తర్వాత పలు తీర్మానాలను ఆమోదించారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల సీనియర్ జర్నలిస్టులతో ఏర్పడిన "సీనియర్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా"(ఎస్ జే ఎఫ్ఐ) తీర్మానాలు చేసి ఆమోదించడం జరిగింది. దేశవ్యాప్తంగా సీనియర్ జర్నలిస్టుల పరిస్థితి దుర్బలంగా, అనిశ్చితంగా ఉందని, చాలా రాష్ట్రాల్లో,జర్నలిజం వృత్తి నుంచి పదవీ విరమణ చేసిన జర్నలిస్టులు వివిధ అనారోగ్యాలు, కుటుంబ ఆర్థిక భారాలు,ఒంటరితనం వంటి అనేక సమస్యల మధ్య తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని సమావేశంలో పలువురు వక్తలు పేర్కొన్నారు. సరైన ఆదాయం లేకపోవడంతో ప్రాథమిక అవసరాలను తీర్చుకోవడం సవాలుగా మారిందని, చాలా మంది విషయంలో స్వీయ,జీవిత భాగస్వామి వైద్య ఖర్చులు భరించలేనంత ఎక్కువగా ఉన్నాయని అన్నారు. ఈ తీవ్రమైన పరిస్థితిని చాలా అత్యవసరంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని, అందువల్ల సీనియర్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఈ మొదటి జాతీయ సమావేశం దేశవ్యాప్తంగా అర్హత కలిగిన సీనియర్ జర్నలిస్టులందరినీ కవర్ చేసే జాతీయ పెన్షన్ పథకాన్ని అత్యవసరంగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది. ప్రస్తుత తరం సీనియర్ జర్నలిస్టులు ఎటువంటి నిర్దిష్ట ఆదాయాన్ని సంపాదించనందున, పెన్షన్ పథకానికి కేంద్ర ప్రభుత్వం నిధులు సమకూర్చాలని, భారత ప్రభుత్వం ప్రకటనల ద్వారా మీడియా సంస్థలకు భారీగా మద్దతు ఇస్తుందని,ప్రకటన చెల్లింపులో నిర్దిష్ట శాతాన్ని సంక్షేమ పథకానికి కేటాయించవచ్చని సమావేశం సూచించింది. వృత్తి నుండి పదవీ విరమణ చేసిన జర్నలిస్టులకు ప్రతిపాదిత జాతీయ పెన్షన్ పథకాన్ని దోహదపడేలా ప్రభుత్వం జర్నలిస్టు సంఘాలతో సంప్రదింపులు జరపాలని, సీనియర్ జర్నలిస్టులు నిర్ణయించి కోరితే తప్ప, ప్రతిపాదిత జాతీయ పెన్షన్ పథకం వివిధ రాష్ట్రాల్లో ప్రస్తుతం అమలులో ఉన్న పెన్షన్ పథకాలను అమలు చేయకూడదని సమావేశం అభిప్రాయపడింది. జాతీయ పెన్షన్ పథకంపై సంప్రదింపులు ప్రారంభించడానికి కేంద్ర ప్రభుత్వం వెంటనే ఎస్ జే ఎఫ్ఐ, వివిధ వర్కింగ్ జర్నలిస్టు సంఘాల ప్రతినిధులతో ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని సమావేశం డిమాండ్ చేసింది.అదేవిధంగా సీనియర్ జర్నలిస్టుల వైద్య ఆరోగ్య సంరక్షణను దృష్టిలో పెట్టుకొని వీరిని కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం (సీజీహెచ్ ఎస్)లో చేర్చాలని సమావేశం డిమాండ్ చేసింది. ప్రభుత్వ ఉద్యోగులు ఇతర విభాగాల వారికి ఇస్తున్న సబ్సిడీ ఆరోగ్య బీమా పథకంలో సీనియర్ జర్నలిస్టులను చేర్చాలని సమావేశం విజ్ఞప్తి చేసింది.దేశవ్యాప్తంగా సీనియర్ జర్నలిస్టులు చాలా కాలంగా రైళ్లలో పొందుతున్న రాయితీ ప్రయాణ సదుపాయాన్ని కేంద్ర ప్రభుత్వం 2020లో తొలగించిందని, దీని వల్ల జర్నలిస్టులు ఇబ్బందులు పడుతున్నారని, రాయితీ ప్రయాణాన్ని వెంటనే పునరుద్ధరించాలని సమావేశం డిమాండ్ చేస్తూ తీర్మానించింది.



### కట్టమైసమ్మ పరిధిలో నిర్వహించిన పుట్టిన రోజు వేడుకలో పాల్గొని ఆశీర్వదించిన కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ ఆగస్టు 21(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోగికర్ కరణ్ కుమార్తె పుట్టిన రోజు సందర్భంగా కట్టమైసమ్మ పరిధిలో నిర్వహించిన వేడుకలో పాల్గొని ఆశీర్వదించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి లి .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, శివ , పండరి, హరి కిరణ్ పటేల్, ద్వారంపూడి నాగి రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, నర్సింగ్ రావు, తైలం శ్రీనివాస్, శ్యామ్ మరియు తదితరులు పాల్గొన్నారు.



### జీహెచ్ఎంసి పరిధిలో జరిగే అక్రమ కట్టడాలను అడ్డుకుంటాం: దళిత చైతన్య సంఘం నేతల వెల్లడి

బషీర్ బాగ్ : ఆగస్టు 21 ( వాయిస్ టుడే ): జీహెచ్ఎంసి పరిధిలో ఉద్యోగుల అండతో నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను అడ్డుకుంటామని దళిత చైతన్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ముప్పిడి నవీన్ కుమార్ మాదిగ వెల్లడించారు. ఈ మేరకు గురువారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో సభ్యులు తీగల శివకుమార్, మధుసూదన్ రావు, చిలకపాటి సుశీల్రాజ్, బి నవీన్ కుమార్ లతో కలిసి ఆయన మాట్లాడారు. జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు, చైన్ మెన్ల అవినీతి కారణంగా అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా సాగుతున్నాయన్నారు. చైన్ మెన్ లు భవన యజమానులకు సహకరిస్తూ లక్షలాది రూపాయలు అడ్డగోలుగా సంపాదిస్తున్నారని తెలిపారు. సికింద్రాబాద్, బేగంపేట పరిధిలోని 8 మంది చైన్ మెన్ల పై జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్ కు ఇటీవల ఫిర్యాదు చేశామన్నారు. వీరిని కమిషనర్ చార్మినార్ ప్రాంతానికి బదిలీ చేసినట్లుగా చెప్పారు. 20 ఏండ్లుగా జిహెచ్ఎంసి కి చెందిన పలు విభాగాల అధికారులు ఒకే చోట తిష్ట వేసి అవినీతికి పాల్పడుతున్నట్లుగా వెల్లడించారు. ఒక ఉద్యోగి 2 సంవత్సరాలకు మించి ఒకే చోట పని చేయకూడదని నిబంధనను వీరు అతిక్రమిస్తున్నట్లుగా చెప్పారు. ఇటువంటి అధికారుల జాబితాను కమిషనర్ కు అందించనున్నట్లు తెలిపారు. జిహెచ్ఎంసి లో పలువురు అవినీతి అధికారులు కోట్లకు పడగలెత్తినట్లుగా చెప్పారు. తమ పిర్యాదు మేరకు జిహెచ్ఎంసి లోని అవినీతి టౌన్ ప్లానింగ్ చైన్ మెన్ లను కమీషన్ బదిలీలు చేయడం పట్ల ముప్పిడి నవీన్ కుమార్ మాదిగ హర్షం వ్యక్తం చేశారు.



### ఆలోచనలకు నిర్మాణ వాస్తవికత ఎలా?

#### ఆచరణాత్మక అభ్యాస అనుభవాన్ని పొందిన గీతం ఆర్కిటెక్చర్ విద్యార్థులు

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : డిజైన్ భావనలు ఆలోచనల నుంచి నిర్మాణ వాస్తవికతగా ఎలా రూపాంతరం చెందుతాయో గీతం ఆర్కిటెక్చర్ విద్యార్థులు ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. సికింద్రాబాదులోని ప్రముఖ ఆర్కిటెక్ట్ ఒకరి నివాసాన్ని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ మూడో సెమిస్టర్ విద్యార్థులు ఇటీవల సందర్శించి ఒక ప్రత్యేకమైన అనుభవపూర్వక అభ్యాసాన్ని నిర్వహించారు. ప్రత్యక్ష కేస్ స్టడీగా పనిచేసిన ఈ సందర్శనలో వాతావరణ-స్పందనాత్మక రూపకల్పన, సమర్థవంతమైన ప్రాదేశిక ప్రణాళిక, నిర్మాణ సామగ్రిని వినూత్నంగా వినియోగించిన తీరు, నిర్మాణ వివరాల యొక్క సూక్ష్మ నైపుణ్యాలతో పాటు నిర్మాణ సాధనలోని కీలకమైన అంశాలను విద్యార్థులు నిశితంగా పరిశీలించి, అర్థం చేసుకున్నారు. ఆలోచనాత్మకంగా రూపొందించిన ప్రదేశాలలో కలియ తిరగడం, వాస్తుశిల్పితో ముఖాముఖి మాట్లాడటం వల్ల డిజైన్ భావనలు నిర్మాణ వాస్తవికతగా ఎలా రూపాంతరం చెందుతాయో విద్యార్థులు స్వయంగా తెలుసుకున్నారు.

తమ పరిశీలనలను విద్యార్థులు స్కెచ్ పుస్తకాలలో నమోదు చేసి, తరగతి గది నుంచి సైద్ధాంతిక జ్ఞానాన్ని ఆన్-సైట్ విశ్లేషణలోకి అనువదించారు. ఈ లీనమయ్యే అనుభవం విద్యార్థుల సాంకేతిక అవగాహనను మరింతగా పెంచడమే కాకుండా, నిర్మాణ సాధనను రూపొందించే సృజనాత్మక, సందర్భోచిత కోణాలను అభినందించేలా వారిని ప్రేరేపించింది. ఆలోచనల పరస్పర మార్పిడితో సాగిన ఈ సందర్శలో విద్యార్థులు తమ అవగాహనను మరింత పెంపొందించుకోవడంతో పాటు, వాస్తుశిల్పాన్ని ప్రత్యక్షంగా చూసినప్పుడు మరింత బాగా నేర్చుకోవచ్చనే వాస్తవాన్ని మరోమారు రుజువు చేశారు.



### నిజాంపేట్ శ్రీ పాత పెద్దమ్మ దేవాలయ పునః ప్రతిష్ట మహోత్సవ ఉత్సవాల్లో పాల్గొన మాజీ మేయర్, మాజీ డిప్యూటీ మేయర్, మాజీ కార్పొరేటర్లు, గ్రామ పెద్దలు

కుత్బుల్లాపూర్ ఆగస్టు 21(వాయిస్ టుడే): నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 14వ డివిజన్ గోకరాజు రంగారాజు కాలేజీ రోడ్లో లో శ్రీ పాత పెద్దమ్మ దేవాలయ పునః ప్రతిష్ట మహోత్సవ ఉత్సవాల్లో ముఖ్య అతిధులుగా మాజీ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ,నిజాంపేట్ గ్రామ పెద్దలు కోలన్ లీడర్ నర్సింహా రెడ్డి, నిజాంపేట్ శ్రీనివాస్ నగర్ అయ్యప్ప స్వామి దేవాలయ చైర్మన్ కోలన్ చంద్ర శేఖర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సురేష్ రెడ్డి,బొర్రా దేవి చందు ముదిరాజ్, ఆవుల పావని జగన్ యాదవ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు తల్లారి వీరేష్, శ్రీ పాత పెద్దమ్మ దేవాలయ ప్రెసిడెంట్ కోలన్ జనార్దన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కోలన్ జయరామ్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ కోలన్ రాజమోహన్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ కోలన్ ప్రతాపరెడ్డి , ట్రెజరర్ కోలన్ విజయలక్ష్మి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కోలన్ కమలమ్మ, కోలన్ జ్యోతి, కోలన్ మాధవి,కోలన్ చంద్రశేఖర్ రెడ్డి, కోలన్ ముత్యంరెడ్డి , గ్రామ పెద్దలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.




### దేవేందర్ నగర్ రోడ్డు పనులను పరిశీలిస్తున్న గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి

కుత్బుల్లాపూర్ ఆగస్టు 21(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి గాజులరామారం దేవేందర్ నగర్ మండలఆఫీస్ ముందు రోడ్డు పనులను పరిశీలిస్తున్న లిబిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి లి ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి డివిజన్ అధ్యక్షులు సాయి నేత శ్రీనివాస్ జ్ఞాని తదితర నాయకులు పాల్గొన్నారు



### రియో కిడ్స్ స్కూల్ను ప్రారంభించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ ఆగస్టు 21(వాయిస్ టుడే) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ పరిధిలోని సింహపురి కాలనీ లో మాలాశ్రీ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసుకున్న రియో కిడ్స్ స్కూల్ ను ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన లినియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ పిల్లల తొలి అడుగు ప్రస్తుత యుగంలో, ప్లే స్కూల్ అనేది పిల్లలు బాహ్య ప్రపంచాన్ని పరిచయం చేసుకునే మొదటి మెట్టు. ఇది వారి సామాజిక, భావోద్వేగ మరియు మానసిక అభివృద్ధికి బలమైన పునాది వేస్తుంది. పిల్లలు తమ ప్రయాణాన్ని ఆనందంగా ప్రారంభించే ఈ దశలో, పెద్దలుప్రత్యేకంగా పెద్ద పిల్లలుతమ ప్రవర్తనతో చిన్నవారికి ఆదర్శంగా నిలవాలి. ఈ విశిష్ట సందర్భంలో, మమ్మల్ని ఉత్సాహపరిచే విధంగా పిల్లల భవిష్యత్తును మలిచే ప్రయత్నం చేస్తున్న యాజమాన్యానికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్, సింహపురి కాలనీ అధ్యక్షులు చిట్ల నరసింహారెడ్డి, జనరల్ సెక్రటరీ అశోక్ రెడ్డి, ఎమ్. సంతోష్ రెడ్డి, 130 డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ హరి కిరణ్ పటేల్, చందు, సంజీవ రెడ్డి, అంజాద్ , జానీ, మణి, అజ్జు, మున్నా పాల్గొన్నారు.



### ఎబోపన్న డెంటల్ కేర్ను ప్రారంభించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ ఆగస్టు 21(వాయిస్ టుడే) (కుత్బుల్లాపూర్ నియోజకవర్గం) నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలో డా. ఎఎ ఫణి ప్రణీత %వీణా% నూతనంగా ఏర్పాటు చేసుకున్న బోపన్న డెంటల్ కేర్ ను ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన లిమాజీ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ , ఏఐసీసీ లీడర్ జెట్టి కుసుమ కుమార్ , నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో నఎంసీ మైనారిటీ అధ్యక్షులు ఎండి అంజాద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, సోమన్న శ్రీధర్ రెడ్డి, హరి కిరణ్ పటేల్, వాసు, ప్రశాంత్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు

## పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

## 180 మంది లబ్ధిదారులకు ఒక కోటి 80 లక్షల రూపాయల విలువైన చెక్కుల పంపిణీ..



పటాన్చెరు : పేదింటి ఆడపడుచుల వివాహాలకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలు వెన్నంటి నిలుస్తున్నాయని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గురువారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని గుమ్మడిదల, జిన్నారం, అమీన్పూర్, పటాన్చెరు, రామచంద్రాపురం రెవిన్యూ మండలాల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 180 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా మంజూరైన ఒక కోటి 80 లక్షల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే జిఎంఆర్ పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పటాన్చెరు నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ వారి ఆర్థిక అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తున్నామని తెలిపారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా పేదింటి ఆడపడుచుల వివాహాలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. స్వయం సహాయక సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలను అందిస్తూ మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పరుస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, పుష్ప నగేష్, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, గుమ్మడిదల మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, తెల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, విజయ్ భాస్కర్ రెడ్డి, షేక్ హుస్సేన్, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, దశరథ్ రెడ్డి, ఆయా మండలాల తహసిల్దారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## మయూరి హాస్పిటల్ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్ గ్రాండ్ ఓపెనింగ్

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్చెరు నియోజకవర్గంలోని రామచంద్రపురం జిహెచ్ఎంసి డివిజన్‌లో నూతనంగా స్థాపించబడిన మయూరి హాస్పిటల్ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి అతిథిగా హాజరైన మాదిరి పృథ్వీరాజ్ ని నిర్వహకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ, సమాజానికి అవసరమైన వైద్య సౌకర్యాలను అందించే దిశగా యువత ముందుకు రావడం ఎంతో సంతోషకరమని, ఇలాంటి ఆధునిక హాస్పిటల్స్ వల్ల స్థానిక ప్రజలకు సమయానికి వైద్య సాయం అందుతుందని, ముఖ్యంగా పేద మరియు మధ్యతరగతి ప్రజలకు ఇది ఎంతో ఉపయోగకరమని అభిప్రాయపడ్డారు. అలాగే, "యువత సమాజానికి ఉపయోగపడే సంస్థలను ఏర్పాటు చేయడం ద్వారా మరింత మంది ప్రేరణ పొందాలని" పృథ్వీరాజ్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో గోదావరి అంజి రెడ్డి , హాస్పిటల్ నిర్వాహకులు, స్థానిక ప్రజలు, వైద్యులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



## కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేల పెంపు కోసం పోరాడాలి

### కాంట్రాక్ట్ కార్మికులందరికీ దసరా పండగ లోపు బోనస్ ఇవ్వాలి

### కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (CITU) సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అతిమేల మాణిక్ డిమాండ్

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : ఈరోజు పాశమైలారం పారిశ్రామిక ప్రాంతంలో కాంట్రాక్ట్ కార్మికుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వేలు నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అతిమేల మాణిక్ మాట్లాడుతూ జిల్లాలో వందలాది పరిశ్రమల్లో సుమారు 1 లక్ష 80 వేల మంది కాంటాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారని అన్నారు. అనేక భారీ మధ్యతరహా పరిశ్రమలు అరబిందో, ఎంఎస్ఎన్ అప్టమస్, గ్రాండ్ ఫార్మ, సువెన్ న్యూ లాండ్ ఆల్ఫా అంతేయ ఫార్మా వంటి అనేక పరిశ్రమల్లో పెద్ద ఎత్తున కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారని అన్నారు కానీ వారికి చట్టబద్ధమైన కనీస వేతనాలు ఈఎస్ ఐపిఎఫ్ బోనస్ యూనిఫామ్ షూ క్యాంటీన్ ట్రాన్స్పోర్ట్ వంటి సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాంట్రాక్టు కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాజు సుధాకర్ వెంకటేష్ రోషన్ శ్రీనివాస్ దుర్గయ్య మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## తన్వి పృథ్వీరాజ్ ల పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన MDR యువసేన సభ్యులు

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : ఈ పావన దినాన మీ ఇద్దరి బంధం మరింత సుస్థిరమై, ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యం, విజయాలు ఎల్లప్పుడూ మీ జీవితాలను నింపాలని %వీణ=% యువసేన కుటుంబం తరపున హృదయపూర్వకంగా ఆకాంక్షిస్తున్నాము. ఈ సందర్భంగా %వీణ=% యువసేన ఆధ్వర్యంలో ప్రత్యేకంగా పెళ్లిరోజు వేడుకలు నిర్వహించరూ సమాజ సేవలో ఎల్లప్పుడూ ముందుండి, ప్రజలతో కలిసిమెలిసి నడిచే దంపతులు అయిన తన్వి పృథ్వీరాజ్ భవిష్యత్తు మరింత శు భవంతం కలగాలని ఆ భగవంతుని ఆశీర్వాదం ఎల్లవేళలా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో %వీణ=% యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆప్ హైదరాబాద్ మెగా సిటీ వారి చేయూత

### కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు ప్రేమ్ కుమార్




కూకట్‌పల్లి, ఆగష్టు 21(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం హౌసింగ్ బోర్డు కాలనీలో 2వ రోడ్డు లో గల ప్రభుత్వ మండల అప్పర్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మెగా సిటీ వారి ఆధ్వర్యంలో జరిగిన చేయూత ప్రేమ్ కుమార్ సహకారంతో కార్యక్రమానికి విశిష్ట అతిథిగా జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ పాల్గొని ఆధునిక వాటర్ ప్యూరిఫైర్ ను వారి చేతుల మీదగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలుకు అందజేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఆరోగ్యకరంగా ఉండాలని మంచి ఉద్దేశముతో లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ మెగా సిటీ డిస్టిక్ - 320A గవర్నర్ డి.కోటేశ్వరరావు , వి. సత్యనారాయ ణ రావు , ఎం.అనిల్ కుమార్ ,మరియు సభ్యులు చేసిన సేవా

# సెప్టెంబర్ 8, 13 తేదీలలో నియోజకవర్గస్థాయి గురుపూజోత్సవ వేడుకలు

### సెప్టెంబర్ 2, 3, 4 తేదీలలో ఎస్జీఎఫ్ క్రీడోత్సవాలు..

### రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ క్రీడలకు వేదికగా పటాన్చెరు..

### పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..



పటాన్చెరు : సెప్టెంబర్ 8, 13 తేదీలలో పటాన్చెరు నియోజకవర్గస్థాయి గురుపూజోత్సవ వేడుకలు నిర్వహించేందుకు నిర్ణయించినట్లు స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ప్రతి ఏటా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు పటాన్చెరు పట్టణం వేదికగా నిలువబోతోందని ఆయన తెలిపారు. గురువారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో.. నియోజకవర్గ పరిధిలోని మండల విద్యా అధికారులు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, పీఈటీలతో ఆయన సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్ద కాలంగా పటాన్చెరువు కేంద్రంగా నియోజకవర్గస్థాయిలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులను గౌరవిస్తూ గురుపూజోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం సెప్టెంబర్ 8వ తేదీన ప్రభుత్వ పాఠశాలల, సెప్టెంబర్ 13వ తేదీన ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులను సన్మానించే విధంగా గురు పూజోత్సవ వేడుకలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్ వేదికగా వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి పాఠశాలలో ఉద్యమ ఉపాధ్యాయుని ఎంపిక చేసి సన్మానించబోతున్నట్లు తెలిపారు. సమాజ గతిని నిర్ణయించడంలో గురువుల పాత్ర మరువలేనిదని అన్నారు. నవ సమాజ రూపకల్పనలో గురువులు మరింత కీలక పాత్ర పోషించాలని అన్నారు.

**సెప్టెంబర్ 2, 3, 4 తేదీలలో మండల స్థాయి SGF క్రీడా పోటీలు..**

సెప్టెంబర్ 2, 3, 4 తేదీలలో నియోజకవర్గ పరిధిలోని ప్రతి మండల కేంద్రంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వాలీబాల్, కబడ్డీ పోటీలలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలతో పాటు. ప్రతి మండలానికి క్రీడల నిర్వహణ కోసం 30 వేల రూపాయల చొప్పున సొంత నిధులు అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి ఎస్జీఎఫ్ క్రీడలకు వేదికగా పటాన్చెరును ఎంపిక చేయాలని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఉషారాణి కి విన్నవించినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వంతో చర్చించి అతి త్వరలో నిర్ణయం తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారులు పిపి రాథోడ్, నాగేశ్వరరావు నాయక్, ప్రైవేటు పాఠశాల కరస్పాండెంట్లు,. ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి ఆలయంలో సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించిన గురుస్వాములు సంజీవరెడ్డి, నర్ర బిక్షపతి

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: పఠాన్ చెరు పట్టణం శాంతినగర్ అయ్యప్ప స్వామి దేవాలయంలో ధర్మకర్తలు,గురు స్వాములు సంజీవరెడ్డి, నర్ర బిక్షపతి ఆధ్వర్యంలో శ్రావణమాసం సందర్భంగా 30 మంది దంపతులతో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మరియు గూడెం మధుసూదన్ రెడ్డి ఇరువురు విచ్చేసి అయ్యప్ప స్వామి దర్శనం చేసుకుని సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్నారు. అనంతరం ఇరువురు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మందిరంలో అయ్యప్ప సేవ గురుస్వాములతో కలిసి పూజలను నిర్వహించాము, ప్రతి సంవత్సరం ప్రతి శ్రావణమాసంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతలను నిర్వహిస్తాము, భక్తులు వారి కుటుంబాలతో కలిసి భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఉంటూ సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొంటారు, ప్రతి సంవత్సరం భక్తులకు అయ్యప్ప స్వామి నమ్మకంతో వ్రతం పాల్గొనడం తో భక్తుల ప్రజల సంఖ్య పెరుగుతుంది అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాము, అయ్యప్ప దేవస్థానానికి వచ్చిన భక్తులకు అయ్యప్ప స్వామి ఎల్లవేళలా ఉంటూ వారి కుటుంబ సభ్యులను ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో,సుఖ సంతోషాలతో ఆశీర్వాదం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు సంజీవరెడ్డి మరియువారి కుటుంబ సభ్యులు, నర్ర బిక్షపతి మరియు వారి కుటుంబ సభ్యులు, శ్రీనివాస్ గౌడ్ వారి కుటుంబ సభ్యులు, అయ్యప్ప బ్యాటరీ శంకర్ గురుస్వామి అవంచ గురుస్వామి, మంగలి అంజి గురుస్వామి, పురుషోత్తం గురుస్వామి, కనకరాజు గురుస్వామి, పవన్ పంతులు, అయ్యప్ప భక్తులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## రుద్రారం అంబేద్కర్ కాలనీలో ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్ చెరు:పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామంలో శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని అంబేద్కర్ కాలనీలో పోచమ్మ తల్లి బోనాల జాతర అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ బోనాల కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు ఉత్సాహంగా నిర్వహించిన ఈ పండుగలో అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పోచమ్మ తల్లి బోనాల కార్యక్రమం గడ్డ మీది శ్రీను, కుమార్ మరియు వారి కుటుంబ సభ్యుల మరియు కాలనీ పెద్దల ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాజా మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి,సత్తిరెడ్డి, లక్ష్మారెడ్డి,సందీప్ గౌడ్,శంకర్ పాల్గొన్నారు. శ్రీ బోనాల పండుగ ఉత్సవాలకు ముఖ్య అతిథులు మాట్లాడుతూ, అమ్మవారి దయవల్ల గ్రామం సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఇలాంటి పండుగలు ప్రతి ఏటా ఘనంగా జరుపుకోవడం గ్రామ ఐక్యతకు ప్రతీక అని వారు కొనియాడారు.

నిర్వాహకులు కుమార్ మాట్లాడుతూ, అమ్మవారి ఆశీస్సులతో ఈ సంవత్సరం బోనాల పండుగను దిగ్విజయంగా నిర్వహించామని తెలిపారు. కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులకు,పండుగ విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సాంప్రదాయ దుస్తుల్లో డప్పు వాయిద్యాల మధ్య మహిళలు బోనాలను ఊరేగింపుగా తీసుకురావడం ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పండుగ వాతావరణం అంబేద్కర్ కాలనీలో ఆధ్యాత్మిక శోభను నింపింది అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు,యువకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# సొంత ఇంటి కలలు నెరవేరాలంటే తూర్పు తిరిగి దండం పెట్టాల్సిందేనా!

### నూతన గృహ నిర్మాణం చేయాలంటే గిరి ప్రదక్షణ చేయాల్సిందే మన్నె క్రిశాంక్

### కంటోన్మెంట్ బోర్డు నూతన చట్టాలకు నష్టపోతున్నా సామాన్య ప్రజలు మన్నె క్రిశాంక్

కంటోన్మెంట్: ఆగస్టు 21 (వాయిస్ టుడే ప్రతినిధి ): కంటోన్మెంట్ బోర్డు లో అప్రజాస్వామిక పాలన నడుస్తుందని బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్ అన్నారు. తననివాస కార్యాలయంలో మీడియతో మాట్లాడుతూ... కంటోన్మెంట్ లోని భవన నిర్మాణదారులకు కఠినమైన చట్టాలను తీసుకువచ్చి ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. సామాన్య ప్రజానీకం ఇల్లు నిర్మించుకోవాలంటే అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. సొంతింటి కలలు సాకారం చేసుకోవాలనుకుంటున్న వారి కలలకు కంటోన్మెంట్ బోర్డు నియమనిబంధనలతో తూట్లు పొడుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో నూతనంగా భవన నిర్మాణాలు చేపట్టే కంటోన్మెంట్ పౌరులకు కంటోన్మెంట్ బోర్డు ద్వారా నియమ నిబంధనల అనుసారం భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేయడంలో రాజకీయ నాయకుల ప్రమేయం ఎక్కువవుతున్నట్లు ఆయన తెలిపారు. బోర్డు లో ఉన్న అధికారుల కంటే రాజకీయ నాయకులే తమ స్వార్థం కోసం ప్రజల నడ్డి విరిచే విధంగా భవన నిర్మాణాలలో కొత్త విధానాలను అమలుపరుస్తున్నారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జిహెచ్ఎంసి లో టి ఎస్ బి పాస్ కింద అనుమతులు మంజూరయ్యాయని అధికారుల, రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండానే నిష్పాక్షికంగా ప్రజలకు అనుమతులు లభించేవని అన్నారు. నూతన భవన నిర్మాణ అనుమతులలో మార్టేజ్ విధానాన్ని తీసుకురావడం వల్ల ప్రజలకు క్లిష్టతరంగా మారిందన్నారు. మార్ట్ గేజ్ విధానం మూలంగా ప్రజలను ఇబ్బందులకు గురిచేసి రాజకీయ నాయకుల చుట్టూ ప్రదక్షిణాలు చేసే విధంగా అవినీతిని ప్రోత్సహించే పద్ధతిని వెంటనే తీసివేయాలని డిమాండ్ చేశారు. మార్టేజ్ విధానం అమలు వల్ల నిర్మాణాన్ని కుదిరించడం తో అప్రజాస్వామికంగా నడుస్తున్న కంటోన్మెంట్ బోర్డు పరిపాలన లో తీసుకు వస్తున్న నూతన చట్టాలను అమలుపరచడం వల్ల ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. జిహెచ్ఎంసి తరహా చట్టాలను తీసుకువచ్చి ప్రజల కోసం సులభతరం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని గుర్తు చేశారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే మార్టి గేజ్ విధానాన్ని కాంగ్రెస్ ఎమ్మెల్యే బిజెపి నామినేటెడ్ సభ్యురాలు అంగీకరించడం చూస్తుంటే వారి అవగాహన రాహిత్యం అని స్పష్టమవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# సిపిఎస్ ధర్నా విజయవంతం చేయాలి

### పి ఆర్ టి యు టి ఎస్ పెద్దపెల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా ఆగస్టు 21 వాయిస్ టుడే: ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబరు ఒకట వ తేదీన హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద తలపెట్టిన ధర్నా కార్యక్రమం లో జిల్లాలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని, కానుగంటి శ్రీనివాస్ కోరారు. గురువారం మండలంలోని పలు పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదు నిర్వహించి అనంతరం సుల్తానాబాద్ లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకొని సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను ఇచ్చేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని, ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలు పడుతున్న ఇబ్బందులు నిర్లక్ష్యం చేస్తున్న విషయంలో సెప్టెంబర్ 1న పిఆర్టియు టీఎస్ భారీ ఎత్తున ధర్నా విజయవంతం చేయడం ద్వారా ప్రభుత్వం ఇచ్చిన హామీ దిగివచ్చే విధంగా ప్రతి ఒక్కరూ సన్నద్ధం కావాలన్నారు.

# తీగలపల్లి గ్రామాలలో పూర్తిస్థాయి ఫీవర్ సర్వేలు

మహబూబ్ నగర్ జిల్లా ఆగస్టు 21: (జడ్చర్ల )నవాబుపేట్ /మహబూబ్నగర్ జిల్లా వైద్యాధికారులు, బాబు పేట్ మండల వైద్యాధికారి శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు మండల ప్రాథమిక వైద్య కేంద్రం సిబ్బంది గురువారం మండల పరిధిలోని తీగలపల్లి,గుబ్బడిగుచ్చ తాండ గ్రామాలలో పర్యటించి ఫీవర్ సర్వేలను,అనారోగ్యానికి గురైన ప్రజలకు తగిన పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందించారు. ఈ సందర్భంగా వారు ప్రజలతో మాట్లాడుతూ వర్షాకాలం వ్యాధులు ఎక్కువగా వ్యాపించే అవకాశం ఉందని,తగిన జాగ్రత్త చర్యలు తీసుకుంటే ఎలాంటి భయం లేదని,అందుకు ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని,వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని,నివాసముంటున్న గృహం పరిసర ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని,ఉపయోగించని(పాతటైర్లు,పగిలిన కుండలు,కొబ్బరి చిప్పలు) వస్తువులలో నీరు నిల్వ ఉండకుండా చూడడం ప్రధాన కర్తవ్యమని,వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే,నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి తగిన చికిత్స తీసుకోవాలని అన్నారు.

# గణేష్ మండపాల ఏర్పాటుకు ఆన్లైన్లో దరఖాస్తు తీసుకోవాలి

### రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్సై జి రాజశేఖర్




రామకృష్ణాపూర్ ఆగస్టు 21 (వాయిస్ టుడే): గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మండపాల నిర్వాహకులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ఎస్సై జి .రాజశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ వెబ్సైట్ లింక్ ఎస్టిపిఎస్://పోలీస్ పోర్టల్. టీఎస్ పోలీస్. గవర్నమెంట్ ఇన్ నందు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పట్టణంలో వినాయక విగ్రహాలు పెట్టేవారు తప్పనిసరిగా మండపాల పూర్తి వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని తద్వారా మండపాల వద్ద భద్రత ,బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులభంగా ఉంటుందని ఎస్సై తెలిపారు. ఆన్ లైన్ లోపూర్తి వివరాలు నమోదు చేయడం వలన వినాయక మండపాలకు అనుమతి లభిస్తుందని, అందులో దరఖాస్తు వివరాలు విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రదేశం ,మండపం ఎత్తు, విగ్రహం ఎత్తు,కమిటీ సభ్యుల పేర్లు, మొబైల్ నెంబర్లు, విగ్రహం ప్రతిష్ట రోజు, నిమజ్జనం చేసే సమయం నిమజ్జనానికి ఉపయోగించే వాహనం నెంబర్, డ్రైవర్ పూర్తి వివరాలు ఆన్ నైన్ ప్రక్రియ ద్వారా నమోదు చేయాలని ఎస్సై సూచించారు. ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తి చేయాలని, విగ్రహాలకు నిమర్జనం కు వెళ్లే వారి తరలింపు కోసం కండిషన్ లో ఉన్న వాహనాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలని ,మండపాల్లో శోభాయాత్రలో డీజే లను వాడ రాదని, ప్రతి మండపంలో ఇద్దరు వాలంటరీలు ఉండేలా నిర్వాహకులు చూడాలన్నారు. అగ్ని ప్రమాదాలకు ముందస్తు జాగ్రత్తగా రెండు బకెట్ల నీరు నిల్వ ఉంచాలని, అలాగే రెండు బస్తాల ఇసుక ఉంచాలని మంటలను ఆర్పేందుకు యాంటీ ఫైర్ ఎక్విప్మెంట్స్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు, మండపాల వద్ద మద్యం సేవించడం ,పేకాట అన్య మతస్థులను కించపరిచేలా ప్రసంగాలు ,పాటలు పూర్తిగా నిషేధమని హెచ్చరించారు. పోలీస్ అధికారులు మండపాలను సందర్శించడానికి వచ్చినప్పుడు నోట్ బుక్ బుక్ ఏర్పాటు చేయాలని, అనుమానస్పద బ్యాగులు,ప్లాస్టిక్ సంచులు, వస్తువులు కనబడి నట్టయితే వెంటనే 100కు డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. గణేష్ నవరాత్రులను శాంతియుత వాతావరణం లో సుఖసంతోషాలతో ఎలాంటి గొడవలకు ప్రమాదాలకు తావివ్వకుండా జరుపుకోవాలని ఎస్సై పట్టణ ప్రజలను కోరారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి బాధితులకు ఆర్థిక సహాయం అందజేత

### తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్

కూకట్పల్లి, ఆగష్టు 21(వాయిస్ టుడే) ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ అన్నారు సికింద్రాబాద్ వాస్తవ్యులు ఉల్లోజు సంపత్ కుమార్ గొంతుకు సంబంధించిన వ్యాధితో ఆసుపత్రిలో చేరగా అట్టి ఆపరేషన్కు సరిపడు విధంగా ఆర్థిక సహాయం అందించాలని సికింద్రాబాద్ జిల్లా సేవాదళ్ జనరల్ సెక్రటరీ శ్యామల రమణి విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మంజూరైన రూ.60 వేల రూపాయల చెక్కును సంపత్ కుమార్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు ధన్యవాదములు తెలిపినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తోందని తెలిపారు. ముఖ్యంగా పేద ప్రజలు ఎదుర్కొనే అత్యవసర పరిస్థితుల్లో వారికి అండగా నిలుస్తూ సీఎం రిలీఫ్ ఫండ్ కీలక భూమిక వహిస్తోందని పేర్కొన్నారు. తాజాగా, ఒక పేద కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ. 60 వేల రూపాయలు ఆర్థిక సాయం మంజూరు అయ్యింది. ఈ సహాయం కోసం బాధిత కుటుంబ అవసర సమయంలో ప్రభుత్వం ఇచ్చిన ఈ సాయం పేద కుటుంబానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద ప్రజలకు వైద్యం అందించేందుకు ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల రూపాయల వరకు ఖర్చు చేస్తుందన్నారు పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు చెక్కు పంపిణీ కార్యక్రమంలో బండి శ్యాంసుందర్ శ్యామల రమణి తదితరులు పాల్గొన్నారు.

# పనికోసం వచ్చిన బీహారీ యువకుడు అనుమానాస్పద మృతి

కూకట్పల్లి, ఆగష్టు 21(వాయిస్ టుడే) బతుకు తెరువు కోసం హైదరాబాద్ వచ్చిన ఓ యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. ఈ ఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. మృతుడు బీహార్లోని ఉపేంద్ర కోడా (30)గా పోలీసులు గుర్తించారు. సీఐ నరసింహా రాజు తెలిపిన వివరాల ప్రకారం. ఉపేంద్ర కోడా రెండు రోజుల క్రితమే బాలానగర్లోని రంగారెడ్డి నగర్లో ఉన్న వెర్టెక్స్ ఇంజినీర్స్లో పనికి కుదిరాడు. గురువారం ఉదయం, వర్షపు నీరు పోవడానికి కాలువ తవ్వుతున్న సమయంలో, ఉపేంద్ర అకస్మాత్తుగా స్పృహ కోల్పోయి కుప్పకూలి పడిపోయాడు. వెంటనే అతడితో పాటు ఉన్న తోటి కార్మికులు ఉపేంద్రను సమీపంలోని సౌజన్య ఆసుపత్రికి తరలించారు. అక్కడ డాక్టర్లు మెరుగైన చికిత్స కోసం బీబీఆర్ ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు. బీబీఆర్ ఆసుపత్రికి తీసుకెళ్లేలోపే ఉపేంద్ర మృతి చెందినట్లు డాక్టర్లు ధృవీకరించారు. ఈ మేరకు పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతుడి సోదరుడు దినేష్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు పోస్టుమార్టం నివేదిక అనంతరం తెలుస్తాయని బాలానగర్ డిఐ సక్రమ్ తెలిపారు.



# కొండాపూర్లో జెన్నారా క్లినిక్స్ ప్రారంభించిన నటి శ్రీయా శరణ్

### హైదరాబాద్లో చర్మ సంరక్షణ, సంపూర్ణ ఆరోగ్యానికి కొత్త నిర్వచనం

చర్మ సంరక్షణ, సౌందర్య చికిత్సలను మరింత అందుబాటులోకి తీసుకురావడంలో తమ ప్రయాణంలో మరో ముఖ్యమైన మైలురాయిని జెన్నారా క్లినిక్స్ చేరుకుంది. తమ సరికొత్త బ్రాంచ్ను కొండాపూర్లో ప్రారంభించినట్లు ఆ సంస్థ ప్రకటించింది. ఈ ప్రారంభోత్సవానికి ప్రముఖ భారతీయ నటి శ్రీయా శరణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ వేడుకకు ఆమె రాక బ్రాండ్ పట్ల పెరుగుతున్న అభిమానాన్ని, ప్రజలు ఆత్మవిశ్వాసం, శ్రద్ధకు ఇస్తున్న ప్రాధాన్యతను ప్రతిబింబించింది. ప్రపంచస్థాయి వైద్య నైపుణ్యం, అత్యాధునిక సాంకేతికతను మేళవించి, జెన్నారా క్లినిక్స్ హైదరాబాద్లో చర్మ, వెంట్రుకల సంరక్షణలో అత్యంత విశ్వసనీయమైన క్లినిక్స్లో ఒకటిగా ఎదిగింది. కొండాపూర్ ప్రాంతం.. యువ నిపుణులు, కుటుంబాలు, అంతర్జాతీయ కమ్యూనిటీల రాకతో ఒక ప్రధాన కేంద్రంగా వేగంగా అభివృద్ధి చెందుతున్నందున, అక్కడ కొత్త బ్రాంచ్ను ప్రారంభించాలని తెలిపారు.

# గోదావరి పరివాహక ప్రాంతంలో పర్యటించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 21: భద్రాచలంలో గోదావరి పరివాహక ప్రాంతం, రామాలయం టెంపుల్ వద్ద కరకట్ట, స్లూయిస్, కునవరం రోడ్లో నూతన కరకట్ట పరిసర ప్రాంతాల్లో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట పర్యటించారు. అధికారులు అప్రమత్తంగా ఉండి గోదావరి వరద నీరు ఊర్లోకి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎల్లారెడ్డి పేటలో వాహనాలు తనిఖీ చేసిన జిల్లా ఇంచార్జ్ రవాణా శాఖ అధికారి

వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట/రాజన్న సిరిసిల్ల జిల్లా: జిల్లా రవాణా శాఖ అధికారి ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి పెట మండల కేంద్రంలో వాహనాల తనిఖీ చేసి ఆటో రిక్షా వాహనదారులు కచ్చితంగా ఫిట్నెస్ ఇన్సూరెన్స్, పొల్యూషన్, పర్మిట్, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా వాహనం వెంట పెట్టుకోవాలని పలువురు ఆటో రిక్షా నడుపు వాహనదారులకు తెలిపారు. లేనిపక్షంలో కేసులు నమోదు చేస్తామని తెలియజేశారు. వాహనానికి సంబందించిన అన్ని పత్రాలు ఉంటేనే బీమా సౌకర్యం ఉంటుందని తెలిపారు. పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లొద్దని తెలియపరిచారు. ఇతర రాష్ట్రాల నుంచి స్వంతానికి వినియోగించు వాహనాలు కొనుగోలు చేస్తే తప్పనిసరిగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు టాక్స్ చెల్లించి మీ వాహనాలను రోడ్డుపై నడపాలని లేనిపక్షంలో సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ నాటి తనిఖీలో ఒక కారును ఆపి తెలంగాణ టాక్స్ కట్టకుండా తిరుగు పర్సనల్ కారుకు 50 వేల వరకు టాక్స్ వసూలు చేస్తున్నట్టు తెలిపారు. ఇట్టి తనిఖీలు జిల్లా ఇంచార్జ్ రవాణా శాఖ అధికారి వంశీధర్ కానిస్టేబుల్ ప్రశాంత్ పాల్గొన్నారు.



# ఇందిరమ్మ నిర్మాణం పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

### - యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- ఇందిరమ్మ నిర్మాణం పనులను వేగవంతంగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.గురువారం రోజు సంస్థాన్ నారాయణపురం మండలం చిమిర్యాల గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇల్లు పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు ఉన్నాయి అని స్థానిక ఎంపీడీఓ ని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారురాలు అయిన కేసాని మంజుల ఇంటిని పరిశీలించారు.

ఇంటి పని ఇపుడు స్టార్ట్ చేశారు... ఇప్పటివరకు అయినంత వరకు డబ్బులు పడ్డాయా అని అడిగి తెలుసుకున్నారు.ఇటుక, ఇసుక ఎక్కడ నుండి తెస్తున్నారు అని అడిగారు ప్రభుత్వం ఉచిత ఇసుక ఇస్తుంది అని చెప్పారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు అందరూ కూడా డబ్బుల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.పని పూర్తి అయిన వెంటనే ఫోటో తీస్తే వచ్చేవారం మీ అకౌంట్ లలో డబ్బులు జమ అవుతాయి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలి

### - యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.గురువారం రోజు భువనగిరి మండలం నందనం గ్రామంలో ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. స్కూల్ లో మొత్తం విద్యార్థులు ఎంత మంది ఉన్నారని అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించారు. ఈ సంవత్సరం ఎన్ని అడ్మిషన్స్ వచ్చాయ అని టీచర్స్ అని అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం అడ్మిషన్స్ పెరిగాయా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల తో ఇంగ్లీష్ బుక్ లో ఉన్న పాఠాలు చదివించారు. స్కూల్ లో విద్యార్థుల సంఖ్య తక్కువ గా ఉందని . మళ్లీ గ్రామంలో బడి బాట చేసి కొత్త విద్యార్థులు జాయిన్ అయ్యేలా చూడాలి అన్నారు.అనంతరం స్కూల్ ఆవరణలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.అంగన్ వాడి కేంద్రానికి ఎంత మంది పిల్లలు వస్తున్నారని, గర్భిణి స్త్రీ లు ఎంతమంది వస్తున్నారని అడిగితెలుసుకున్నారు. రోజు పిల్లలకి ,బాలింతలకి,గర్భిణీ స్త్రీ లకి పౌష్టికహారం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలన్నారు. అంగన్ వాడి లో పిల్లల సంఖ్య పెరిగేలా చూడాలి అని చెప్పారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# వర్తక సంఘం బలోపేతానికి కృషి

### అధ్యక్షుడు ఆడెపు కృష్ణ కుమార్

రామకృష్ణాపూర్ ఆగస్టు 21 (వాయిస్ టుడే): వర్తక సంఘం బలోపేతానికి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బి.జోన్ వర్తక సంఘం నూతన అధ్యక్షుడు ఆడెపు కృష్ణ కుమార్ అన్నారు. గురువారం శ్రీలక్ష్మి గణేష్ మండపం వద్ద వర్తక సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ఆడెపు కృష్ణ కుమార్, ప్రధాన కార్యదర్శి కొండ కుమార్ లను ఎన్నుకున్నారు.కోశాధికారి ఎముల దేవేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శి గోక శ్రీనివాస్ ,ప్రచార ప్రతినిధి పరికిపండ్ల రాజు, గౌరవ అధ్యక్షులు పాలకుర్తి గంగాజలం, గౌరవ సలహాదారులు ఆడెపు లక్ష్మణ్ ,వెంగళ దాసు సత్యనారాయణ, బత్తుల శ్రీనివాస్, ఆడెపు తిరుపతి,ఉపాధ్యక్షులు గుండా రమేష్ ,కేతుపల్లి నారాయణరెడ్డి, కొక్కుల సతీష్, గడ్డం శ్రీనివాస్, బండి మల్లేష్ లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో వర్తక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## బాలా నగర్ ప్రభుత్వం భూమిని కబ్జాదారులపై కలెక్టర్కు ఫిర్యాదు

### చట్టం ఎవరి చుట్టం కాదు..?

### సామాజిక కార్యకర్త కోస్గి వెంకటయ్య

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా ఆగస్టు 21: (జడ్చర్ల )బాల్ నగర్ మండలం పరిధిలో శేరుగూడెం రెవెన్యూ శివారిలో సర్వే నంబర్ 78 లో 1 ఎకరా ప్రభుత్వ భూమి ప్రవేట్ వెంచర్ 9 ఎకరాల 24 వెంచర్ ఉండగా దానికి అనుకొని సర్వే నంబర్ 78 ఎకరా ప్రభుత్వం భూమిని రైతుల బాట పేరుతో 10 ఫీట్లు రైతుల బాట కోసం బండ్ల పాట కోసం ఇడవగ మిగతా భూమి వెంచర్ అక్రమార్కులు దానిని 40 ఫీట్లకు రోడ్డును మార్చడం జరిగింది ప్రభుత్వం భూమిని ఎవరి అనుమతులు లేకుండా వెంచర్ రోడ్డు లేక కబ్జాదారులు రోడ్డు నిర్మించడం జరిగింది వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాజాపూర్ మండల్ ముదిరెడ్డ పల్లి కోస్గి వెంకటయ్య, తండ్రి బాలయ్య, గురువారం మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేశారు అక్రమంగా నిర్మించిన వెంచర్ రోడ్డు లేక ప్రభుత్వం భూమిలో 78 సర్వే నంబర్ ప్రభుత్వం 1 ఎకరా భూమి లో నుండి 40 ఫీట్ల రోడ్డును అక్రమార్కులు నిర్మించడం జరిగింది ఈ రోడ్డును భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన కబ్జాదారుల పై చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని మళ్లీ ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోస్గి వెంకటయ్య సామాజిక కార్యకర్త జిల్లా కలెక్టర్లకు ఫిర్యాదు చేశారు ఇప్పుడు మార్కెట్ రేటు ఆ భూమి విలువ 2 కోట్లు డిమాండ్ ఉన్నది కావున ప్రభుత్వం పూర్తిస్థాయి విచారణ చేసి మళ్లీ ప్రభుత్వం భూమిని ఆధీనంలోకి తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరారు




## కేటీఆర్ భద్రాద్రి పర్యటన ను జయప్రదం చేయండి : మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు.

భద్రాచలం, ఆగస్టు 21 (వాయిస్ టు డే ): భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సెప్టెంబర్ మొదటి వారంలో భద్రాచలం లో పర్యటించనున్నారని మాజీ ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్ పార్టీ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు తెలిపారు. ఈ పర్యటన ను గులాబీ శ్రేణులు జయప్రదం చేయాలని ఆయన కోరారు. గురువారం స్థానిక హరిత హెూటల్ నందు భద్రాచలం మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ అధ్యక్షతన మండల పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రేగా కాంతారావు మాట్లాడుతూ భద్రాచలంలో ఏ ఎన్నిక జరిగిన గులాబీ జెండా ఎగరాలని.. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు ముందుకు సాగాలని అన్నారు. తెలంగాణలో ప్రతి పల్లెల్లో మళ్లీ కెసిఆర్ గారి ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని, ప్రజల ఆశీర్వాదంతో తిరిగి గులాబీ జెండా రాష్ట్రంలో అధికారం చేయబడుతుందని ఆశించారు. కేటీఆర్ పర్యటన సందర్భంగా భద్రాచలం గులాబీ మయం అవ్వాలని అన్నారు, సమిష్టి నిర్ణయాలతో ఐక్యంగా పార్టీని ముందుకు తీసుకువెళ్లి భద్రాచలం మండలంలో అన్ని వార్డులలో కమిటీలు వేయాలని కోరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మాజీ నియోజకవర్గ ఇన్చార్జి మానే రామకృష్ణ, సీనియర్ నాయకులు తాంద్ర వెంకట రామారావు, నియోజవర్గ నాయకులు మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోదెబోయిన బుచ్చయ్య, మండల పార్టీ కో,కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులు కావూరి సీతామహాలక్ష్మి,పూజల లక్ష్మి, సీనియర్ నాయకులు కోటగిరి ప్రబోధ్ కుమార్, కొల్లం జయ ప్రేమ కుమార్, కోలా రాజు పాల్గొన్నారు.



## గర్రెపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కు డాక్టరేట్

సుల్తానాబాద్, ఆగస్టు-21 వాయిస్ టుడే: తెలంగాణ యూనివర్సిటీ ఆంగ్ల విభాగంలో గోల్డి బల్బీర్ కౌర్ కు డాక్టరేట్ ప్రధానం చేశారు.కాకతీయ విశ్వవిద్యాలయం రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ వి శ్రీనివాస్ పర్యవేక్షణలో ద ఇమేజ్ ఆఫ్ న్యూ ఉమెన్ స్టడీ ఆఫ్ శోభడీ సెలెక్ట్ నావెల్స్ అనే అంశంపై పరిశోధన సమర్పించారు. డాక్టరేట్ సాధించిన సందర్భంగా గర్రెపల్లి మోడల్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ కొండయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు గర్రెపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఐన డాక్టర్ గోల్డి బల్బీర్ కౌర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయలు సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## తీగలపల్లి గ్రామాలలో పూర్తిస్థాయి ఫీవర్ సర్వేలు

లోకల్ గైడ్ మహబూబ్ నగర్ జిల్లా ఆగస్టు 21 (జడ్చర్ల )నవాబుపేట్ /మహబూబ్నగర్ జిల్లా వైద్యాధికారులు, బాబు పేట్ మండల వైద్యాధికారి శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు మండల ప్రాథమిక వైద్య కేంద్రం సిబ్బంది గురువారం మండల పరిధిలోని తీగలపల్లి,గుబ్బడిగుచ్చ తాండ గ్రామాలలో పర్యటించి ఫీవర్ సర్వేలను,అనారోగ్యానికి గురైన ప్రజలకు తగిన పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందించారు.ఈ సందర్భంగా వారు ప్రజలతో మాట్లాడుతూ వర్షాకాలం వ్యాధులు ఎక్కువగా వ్యాపించే అవకాశం ఉందని,తగిన జాగ్రత్త చర్యలు తీసుకుంటే ఎలాంటి భయం లేదని,అందుకు ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని,వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని,నివాసముంటున్న గృహం పరిసర ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని,ఉపయోగించని(పాతటైర్లు,పగిలిన కుండలు,కొబ్బరి చిప్పలు) వస్తువులలో నీరు నిల్వ ఉండకుండా చూడడం ప్రధాన కర్తవ్యమని,వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే,నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి తగిన చికిత్స తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక వైద్య కేంద్రం ఎంపీహెచ్ఈఓ రాములు,పిహెచ్ఎన్ బాలమ్మ,సూపర్వైజర్ శ్రీనివాస్, శరభలింగం, రమణ,శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్,నరేందర్,వైద్య సిబ్బంది భాగ్య,రామేశ్వరి,రమాదేవి,వెంకటేష్,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరప్రదేశ్‌లోని మథురలో మేకల పెంపకం

### మేకపాలు ఉత్పత్తుల ప్రాసెసింగ్ శిక్షణలో జిల్లా పశువైద్యాధికారులు

### ఇప్పటికే కొత్తగూడెంలో మేకపాల విక్రయ కేంద్రం ఏర్పాటు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 21 : గిరిజనులు విస్తృతంగా నిర్వహిస్తున్న మేకల పెంపకాన్ని మరింత బలోపేతం చేయడానికి, అలాగే మేకపాలు వాటి ఉత్పత్తుల తయారీ విధానాలను నేర్చుకొని జిల్లాలో అమలు చేయుటకు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, సూచనలతో, జిల్లా నుండి ముగ్గురు పశు వైద్యాధికారులు 2025 ఆగస్టు 18 నుండి 22 వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం మథురలోని సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ గోట్స్ (సిఐఆర్జి), మక్దూమ్‌లో ప్రత్యేక శిక్షణ పొందుతున్నారు.

ఈ శిక్షణలో భాగంగా వారు మేకల పెంపకంలో ఆధునిక సాంకేతిక పద్ధతులు

మేకలలో అధిక పాల ఉత్పత్తి పెంపొందించడానికి అనుసరించాల్సిన విధానాలు

మేకల జాతి మెరుగుదలకు కృత్రిమ గర్భధారణ సాంకేతికత

పశుగ్రాసాల వినియోగం, దాణా మిశ్రమాల తయారీ

మేకపాలు మరియు మేకపాలు ఉత్పత్తుల ప్రాసెసింగ్ పద్ధతులు వంటి అంశాలలో శిక్షణ పొందుతున్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడవి ప్రాంతం ఎక్కువగా ఉండడం వలన మేకల పెంపకానికి అత్యంత అనుకూలమైన పరిస్థితులు లభ్యమవుతాయని పేర్కొన్నారు. దీని ద్వారా గిరిజనులు స్థిరమైన జీవనోపాధి సాధించేందుకు మంచి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. అలాగే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా “ఆకాంక్షిత జిల్లా”గా కేంద్ర ప్రభుత్వం వారు నీతి ఆయోగ్ ద్వారా గుర్తించిన నేపథ్యంలో, ఈ శిక్షణ గిరిజనుల ఆర్థికాభివృద్ధికి మరింత తోడ్పడుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. సహజ వనరులు, అడవి ప్రాంతాలు అధికంగా ఉండే ఈ జిల్లాలో మేకల పెంపకం ద్వారా గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని కూడా పేర్కొన్నారు. ఇప్పటికే జిల్లాలో మేకపాలపై అవగాహన కోసం కొత్తగూడెంలోని ఫుడ్ కోర్టులో మేకపాల విక్రయ కేంద్రం ఏర్పాటు చేసిన సంగతి ఈ సందర్భంగా గుర్తు చేశారు.





## ఉత్సవాలను ప్రశాంతంగా జరుపు కోవాలి

### సీఐ శశిధర్ రెడ్డి

రామకృష్ణాపూర్ ఆగస్టు 21 (వాయిస్ టుడే): గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణం లో మతసామరస్యంతో ఉత్సవాలను జరుపుకోవాలని మందమర్రి సీఐ శశి రెడ్డి పేర్కొన్నారు. గురువారం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో పట్టణ పరిధిలో గణేష్ ఉత్సవాల ఏర్పాట్లపై మత పెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పండుగలు మన సంస్కృతి ఐక్యతకు ప్రతీకలని, వాటిని సహోదర భావంతో జరుపుకోవాలని అన్నారు. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీస్ శాఖ పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిందని తెలిపారు. మండపాల నిర్వాహకులు పోలీసుల నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని సూచించారు. ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. గణేష్ నవరాత్రులలో డీజేలకు ఎలాంటి అనుమతులు లేవని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలు ఇతరుల మనోభావాలను దెబ్బతీసే అభ్యంతర పోస్టుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాంటివి దృష్టికి వస్తే పోలీసులకు సమాచారం అందించాలని చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దన్నారు. ప్రజాశాంతికి బంధం కలిగిస్తే ఉరుకునేది లేదని హెచ్చరించారు. అనంతరం స్థానిక ఎస్.ఐ రాజశేఖర్ మాట్లాడుతూ విగ్రహాల నిమర్జనం సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ,ప్రజలు ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. మత పెద్దలు గణేష్ ఉత్సవాలకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది, వివిధ మతాలకు చెందిన పెద్దలు హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి ప్రాణాలు కాపాడిన ట్రాఫిక్ ఎస్ఐ హరి శేఖర్

పెద్దపల్లి జిల్లా: ఆగస్టు .21 (వాయిస్ టుడే) గోదావరిఖని రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ విధులు నిర్వహిస్తున్న ఎస్సై రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని కాపాడిన ట్రాఫిక్ ఎస్ఐ హరి శేఖర్ గోదావరిఖని మున్సిపల్ .టి చౌరస్తా లో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ హరి శేఖర్, వివరాలు పెద్దపల్లి నుండి మంచిర్యాల వైపు వెళుతున్న రన్నింగ్ ఆటోలు నుండి జారీ పడి తీవ్ర రక్త గాయలతో ప్రాణాపాయ పరిస్థితి లో ఉన్న వ్యక్తి ని అక్కడే విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ ఎస్సై హరి శేఖర్ స్వయంగా హాస్పిటల్ కి హుటాహుటిన ప్రభుత్వ హాస్పిటల్ కు తీసుకుని వెళ్ళి ప్రాణాలు కాపాడినారు. ఆటోను వన్ టౌన్ పోలీస్ వారికి అప్పగించడం జరిగింది.ఈ విషయం తెలిసిన ట్రాఫిక్ ఏసీబీ శ్రీనివాసులు మరియు ఇన్స్పెక్టర్ . రాజేశ్వరరావు ఎస్సైని అభినందించడం ఇంచారు.

## గణేష్ మండపాలకు ఉచిత కరెంటు కల్పించాలి

### విద్యుత్ ఎస్.ఈకి వినతి పత్రం ఇచ్చిన బీజేపీ నాయకులు



కరీంనగర్, ఆగస్టు 21(వాయిస్ టుడే): వినాయక చవితి సందర్భంగా గణేశులను మండపానికి తీసుకువచ్చే ప్రాంతంలో మరియు నిమజ్జనం దారిలో ఎక్కడ కూడా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా విద్యుత్ శాఖ వారు తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని అలాగే గణేష్ మండపాలకు ఉచిత కరెంట్ అందించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మాజీ మేయర్ వై.సునీల్ రావు,జిల్లా మాజీ అధ్యక్షుడు బాస సత్యనారాయణ, నాయకులు గుగ్గిళ్ల రమేష్, బండ రమణ రెడ్డి,వెంకట్ రెడ్డి, నాయకులతో కలిసి విద్యుత్ ఎస్.ఈ రమేష్ బాబుకు వినతిపత్రం ఇచ్చారు.



## మానకొండూరు ఎం ఎల్ ఎ ని పరామర్శించిన ప్రణవ్ బాబు, ఇంగిలే రామారావు

ఇల్లందకుంట ఆగస్టు 21 (వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా డిసిసి అధ్యక్షులు ,మానకొండూరు శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ సోదరుడు కవ్వంపల్లి రాజేశం ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించిన హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు, అనంతరం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు, మార్కెట్ వైస్ చైర్మెన్ ఎర్రం సతీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సలీం, మార్కెట్ డైరెక్టర్ సూర్య, మాజీ కో ఆప్షన్ సభ్యులు లాల్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ప్రణవ్

హుజురాబాద్ ఆగస్టు 21 (వాయిస్ టుడే): వైద్యం కోసం వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని,ప్రభుత్వం వైద్య రంగానికి సంబంధించి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని,దాంట్లో భాగంగా హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు ఎలా అందుతున్నాయో తెలుసుకోవడానికి తనిఖీ చేశామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు. గురువారం రోజున హుజూరాబాద్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. దవాఖానలో ఎలాంటి చికిత్స అందిస్తున్నారని,ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నేరుగా రోగులను అడిగి తెలుసుకున్నారు. నిన్నటిదాకా వర్షాభావ పరిస్థితుల వల్ల రోగాలు ప్రబలే అవకాశం ఉందని,రోగాల బారిన పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. తనిఖీ చేసే సమయంలో పలు సమస్యలు ప్రణవ్ దృష్టికి తీసుకురాగా వాటిని అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రణవ్ వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



# పెట్రోల్ బంకుల్లో పంచర్ షాపులను తొలగించాలి

## పొరుగు రాష్ట్రాల వారు తమ పొట్టకొడుతున్నారు

హనుమకొండ, వాయిస్ టుడే: నగరంలోని పెట్రోల్ బంకుల్లో బంక్ యజమానులు నిర్వహిస్తున్న పంచర్ షాపులను తొలగించాలని కాకతీయ టైర్ ఫైటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పెట్రోల్ బంకుల్లో బంక్ యజమానులను కోరారు. గురువారం కాకతీయ టైర్ ఫైటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమకొండ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నగరంలోని పెట్రోల్ బంకుల్లో పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన వ్యక్తులు టైర్ పంచర్ షాపులు నిర్వహిస్తూ తమ పొట్టకొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా వలన 4సంవత్సరాలు అటు వ్యాపారం లేక ఇటు ఇళ్లు గడవక ఇబ్బందులు పడ్డామన్నారు. కరోనా తరువాత ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారు పెట్రోల్ బంకుల్లో టైర్ పంచర్ షాపులు నిర్వహిస్తున్నారని తెలిపారు. పెట్రోల్ బంకుల్లో వాహనాలకు టైర్లలో గాలి నింపడం మాకు అభ్యంతరం లేదని పంచర్ షాపులు నిర్వహించడం వలన తమ జీవనోపాధిని కోల్పోతున్నామని అన్నారు. ఇకనైనా పెట్రోల్ బంక్ యజమానులు దయ తలచి పెట్రోల్ బంకుల్లో టైర్ పంచర్ షాపులను తీసివేయాలని విజ్ఞప్తి చేశారు.

# వరంగల్ తూర్పులో పలు అభివృద్ధి పనులకు మంత్రి కొండా సురేఖ శంకుస్థాపనలు



వరంగల్ ( వాయిస్ టుడే ) ఆగష్టు 21 : వరంగల్ తూర్పు నియోజకవర్గంలో రూ 5కోట్ల 87 లక్షల రూపాయల వ్యయంతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి గురువారం శంకుస్థాపనలు చేశారు. జిడబ్ల్యూ ఎంసీ ఆధ్వర్యంలో 15వ ఆర్థిక సంఘ, జనరల్ ఫండ్ నిధులు, ఎస్ ఎఫ్ సి పథకాల క్రింద రూ. 4 కోట్ల 87 లక్షల వ్యయంతో బల్దియా పరిధి 32 వ డివిజన్ బి ఆర్ నగర్ లో బస్తి దవాఖాన, ఎన్ ఎన్ నగర్ లో సిసి రోడ్లు, జ్యోతినగర్ లో సిసి రోడ్లు,అంబెడ్కర్ భవన్ కమ్యూనిటీ హాల్, బీరన్నకుంత కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు, 28వ డివిజన్ బట్టలబజార్ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కిచెన్ షెడ్, 42 డివిజన్ రంగశాయిపేట లో నిర్మించనున్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ పనులకు, ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో కోటి రూపాయల వ్యయంతో మాషుఖ్ రబ్బానీ దర్గా లో చేపట్టే అభివృద్ధి పనులకు మంత్రి ఈ సందర్భంగా మంత్రి శంకుస్థాపన లు చేశారు.అనంతరం కరిమాబాద్ లో ఆదర్శ పరపతి సంఘ భవనంలో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, కార్పొరేటర్లు,రెవెన్యూ, బల్దియా ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



# నీటితో కళకళలాడుతున్న శ్రీ రాజరాజేశ్వర జలాశయం

## ఇన్ఫ్లో 18,380 క్యూసెక్కులు.. అవుట్ ఫ్లో 3310 క్యూసెక్కులు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 21: గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జలాశయాలు నిండుకుండల మారి గేట్లు ఎత్తడంతో బోయిన్పల్లి మండలం మానువాడ వద్ద ఉన్న శ్రీ రాజరాజేశ్వర జలాశయానికి భారీగా నీరు వచ్చి చేరుతుంది. దీంతో జలాశయంలో 16.63 టీఎంసీల నీరు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం శ్రీ రాజరాజేశ్వర జలాశయానికి 18,38 క్యూసెక్కుల భారీ వరద నీరు వచ్చి చేరుతుంది.పైన కురుస్తున్న భారీ వర్షాల వల్ల ఎస్సారెస్పీ ప్రాజెక్టు, ఎల్లంపల్లి ప్రాజెక్టు, లు నిండుకోవడంతో అధికారులు గేట్లు ఎత్తి నీటిని విడుదల చేయగా ఎస్సారెస్పీ నుండి వరద కాలువ ద్వారా శ్రీ రాజరాజేశ్వరి జలాశయానికి 14000 క్యూసెక్కుల నీరు,గాయత్రి పంప్ హౌస్ నుండి 3150 క్యూసెక్కులు ,మూల వాగు నుండి 1230 క్యూసెక్కుల నీరు వచ్చచేరుతుండడంతో జలాశయం కళకళలాడుతుంది.కాగా శ్రీ రాజ రాజేశ్వరి జలాశయం నుండి 3310 క్యూసెక్కుల నీటిని వదులుతుండగా ఇందులో అన్నపూర్ణ జలాశయానికి 3200 క్యూసెక్కుల నీరు తరలిస్తుండగా ,మిషన్ భగీరథ ,ఇతర అవసరాలకు 110 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.జలాశయం సామర్థ్యం 27.55 టీఎంసీలు కగా ప్రస్తుతం 16.63 టీఎంసీల నీరు ఉన్నట్లు అధికారులు తెలిపారు




# మార్వాడీ వ్యాపారస్తులు గో-బ్యాక్

## తొర్రూర్ మొబైల్ యూనియన్ స్వంచ్చంధం గా బంధ్ ను పిలుపు

తొర్రూర్ వాయిస్ టూడే ఆగష్టు 21: తొర్రూర్ పట్టణ బంద్ పరిసర ప్రాంత సమస్త వ్యాపారస్తుల కు తెలియ జేయునది. తేది,22-ఆగష్టు-2025 శుక్రవారం రోజున మార్వాడీ వ్యాపారస్తులు గోబ్యాక్ అను అంశం పై తొర్రూర్ మొబైల్ యూనియన్ స్వచ్చంధం గా బంద్ చేయుట కు నిర్ణయించి నారు.మన పరిసర ప్రాంతాల లో మార్వాడీ లు దిన దినాభివృద్ధి చెందుతూ అన్ని రకాల వ్యాపారాలు చెస్తూ నాణ్యత లేని నాసిరకం వస్తువులు అమ్ముతూ జీరో,దందా నడుపుతూ నాసిరకం వస్తువుల తో వ్యాపారాన్ని నడిపిస్తూ ఆర్థికం గా బల పడి,తెలంగాణ ప్రజల సంస్కృతి ని తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బ తీస్తూ తెలంగాణ ప్రజల కు ఉపాధి కల్పించ కుండా తమ వ్యాపారాల లో మార్వాడీల కు మాత్రమే చోటిస్తూ తెలంగాణ ప్రజల ను తెలంగాణ సంస్కృతి ని మనో భావాల ను దెబ్బ తీస్తున్న మార్వాడీల ను మార్వాడి వ్యాపారాల ను ప్రభుత్వం తనిఖీ చేసి చర్య లు తీసు కోవాలని హైదరాబాద్ లో దాడి చేసిన మార్వాడిల పై ఎస్ సి,ఎస్ టి కేస్ నమోదు చేసి కఠిన చర్య లు తీసు కోవాలని,డిమాండ్-చేశారు,తెలంగాణ ప్రజల ను చేస్తున్న,మోస పూరిత వ్యాపారాల కు తెలంగాణ ప్రజలు బలి కావద్దని మన ప్రాంత వ్యాపారాల లోనే కొనుగోలు చేయాలని ప్రజల కు తెలియజేశారు,

# బిజెపి జిల్లా ఉపాధ్యక్షునిగా పల్లె కుమార్




తొర్రూర్ వాయిస్ టూడే ఆగష్టు 21: భారతీయ జనతా పార్టీ (బిజెపి)సంస్థాగత నిర్మాణం లో భాగం గా జిల్లా నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు చౌడ రమేష్ ప్రకటించారు.పాలకుర్తి నియోజక వర్గ బిజెపి పార్టీ సంస్థాగతం గా జనగామ జిల్లా కేంద్రం గా పని చేస్తున్న తరుణం లో ఈ రోజు జిల్లా కార్యవర్గం లో తొర్రూర్ పట్టణానికి చెందిన మాజీ మండల అధ్యక్షులు పల్లె కుమార్ కు చోటు కల్పిస్తూ జిల్లా ఉపాధ్యక్షుడు గా నియమిస్తూ ప్రకటన విడుదల చేశారు.తొర్రూర్ పట్టణానికి చెందిన పల్లె కుమార్ 2001నుండి ఏబివిపి కార్య కర్త గా ప్రస్థానం ఆరంభించి,ఏబివిపి తొర్రూర్ పట్టణ ఉపాధ్యక్షులు గా,పట్టణ కార్యదర్శి గా, తొర్రూర్ భాగ్ (డివిజన్)కో కన్వీనర్ గా,కన్వీనర్ గా,ఏబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గా,వరంగల్ జిల్లా కో కన్వీనర్ గా,ఏబివిపి జిల్లా కన్వీనర్ గా భాద్యతలు చేపట్టి అనేక విద్యార్థి ఉద్యమాలు నిర్వహించడం,జరిగింది.తెలంగాణ మలి దశ ఉద్యమం లో వెలాది మంది విద్యార్థుల ను భాగస్వామ్యం చేస్తూ ఉద్యమం లో ముందుండి పోరాటం సాగించాడు.2014 నుండి బిజెపి కార్య కర్త గా ప్రస్థానం ఆరంభించి బిజెవైఎం రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు గా,2015-2019వరకు బిజెపి తొర్రూర్ మండల అధ్యక్షులు-గా,2019-2025 వరకు బిజెపి తొర్రూర్ మున్సిపాలిటీ అధ్యక్షులు గా భాద్యత లు విజయ వంతం నిర్వర్తించి పార్టీ బలోపేతం కోసం క్రృషి చేస్తున్న క్రమం లో బిజెపి అధిష్టానం తన సేవల ను గుర్తించి జిల్లా ఉపాధ్యక్షుడు గా భాద్యతలు అప్పగించారు.ఈ సందర్భం గా పల్లె కుమార్ మాట్లాడుతూ., తన పై నమ్మకం తో జిల్లా ఉపాధ్యక్షుడు గా భాద్యతలు అప్పగించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు కి,జిల్లా అధ్యక్షుడు చౌడ రమేష్ కి,రాష్ట్ర కార్య వర్గ సభ్యులు లేగా రాంమోహన్ రెడ్డి కి,కెవి ఎల్ఎన్ రెడ్డి కి,విద్యాసాగర్ రెడ్డి కి రాష్ట్ర నాయకులు ఆరుట్ల ధశమంత్ రెడ్డి కి పాలకుర్తి నియోజక వర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ లకు కృతజ్ఞతలు తెలిపారు.బిజెపి పార్టీ బలోపేతం కోసం అనునిత్యం కష్ట పడి పని చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల లో బిజెపి అభ్యర్థుల విజయం కోసం క్రృషి చేస్తానని తెలిపారు.



# వయోవృద్ధుల దినోత్సవం

తొర్రూరు, ఆగస్ట్ 21 వాయిస్ టుడే : నేషనల్ సీనియర్ సిటిజెన్స్ డే సందర్భంగా తొర్రూర్ లోని లయన్స్ క్లబ్ భవన్ లో శ్రీ వంగపల్లి రాజలింగం గారి అధ్యక్షతన వయోదికుల అవగాహన సదస్సు ఏర్పాటు చేయనైనది.ఇట్టి సమావేశానికి జూనియర్ సివిల్ జడ్జి ధీరజ్ కుమార్ ముఖ్య అతిథి గా విచ్చేసి వయోధికులకు చట్టాలపై అవగాహన చేసినారు, సీనియర్ సిటిజన్స్ ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలని, ఉచిత న్యాయం కోర్టుల ద్వారా అందిస్తామని తెలిపినారు. ఇట్టి సమావేశం లో ఉల్లి విశ్వనాధాచారి, %వీణ%. యాకుబ్, గుండాల నర్సయ్య గారు,%వా.×% గారు పాల్గొన్నారు.

# వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ ఎన్నికలలో ప్రదీప్ రావు ప్యానల్ ఘనవిజయం



వరంగల్ ( వాయిస్ టుడే ) ఆగష్టు 21 : అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ కు నిర్వహించిన ఎన్నికల్లో ఎర్రబెల్లి ప్రదీప్ రావు ప్యానల్ ఘన విజయం సాధించింది. గురువారం ఉదయం 8 గంటలనుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నగరం లోని ఏవీవీ కళాశాలలో ఎన్నికలు నిర్వహించారు. బ్యాంక్ లో మొత్తం 6,368 మంది ఓటర్లు ఉండగా అందులో 2,442 మంది మాత్రమే తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఎన్నికల అధికారి వాల్యా నాయక్ వెల్లడించారు. పోలింగ్ శాతం 39.34 శాతం నమోదైనట్లు ఆయన ప్రకటించారు. ఓటింగ్ పూర్తియిన వెంటనే కౌంటింగ్ ప్రక్రియను ప్రారంభించారు. ఎన్నికల్లో తన ప్యానల్ విజయం సాధించిన తర్వాత ఎర్రబెల్లి ప్రదీప్ రావు అభిమానులు సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్బంగా ప్రదీప్ రావు మాట్లాడుతూ వరంగల్ కో-ఆపరేటివ్ బ్యాంకును తెలంగాణ రాష్ట్ర మొత్తం విస్తరిస్తామంటూ ప్రకటించారు. రూ.400 కోట్లతో వరంగల్ కో-ఆపరేటివ్ బ్యాంక్ అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతోందన్నారు. ఓ పార్టీ వ్యక్తిని అయినప్పటికీ బ్యాంక్ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని తన ప్యానల్ ను గెలిపించడం సంతోషదాయకం అన్నారు. కొంతమంది వ్యక్తులు కావాలనే తనపై దుష్ప్రచారం చేశారని ఆరోపించారు. అన్ని పార్టీల నాయకులు కలిసి రావడంవల్లే ఈ విజయం అభించిందన్నారు.

# ఈ రోజు డయల్ యువర్ డిఎం

## టిజి-ఆర్ టిసి డిఎం పద్మావతి



తొర్రూర్ వాయిస్ టూడే ఆగష్టు 21: తొర్రూర్ పరిసర ప్రాంత ఎలక్ట్రానిక్,ప్రింట్ మీడియా సోదరుల కు తెలియ జేయునది.తేది,22-ఆగష్టు-2025 శుక్రవారం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వ హించడం జరుగు తుందని తొర్రూర్ డిపో మేనేజర్ వి పద్మావతి ఒక ప్రకటన లో తెలియ జేశారు.ఈ కార్యక్రమం లో తొర్రూర్ డిపో పరిధి లోని ఆయారూట్ ల లోని బస్సు ల గురించి,బస్టాండ్ లోని మౌలిక సదుపాయాల గురించి ఫోన్ ద్వారా తెలియజేయగలరు.ఈ కార్యక్రమం లో అధిక సంఖ్య లో పాల్గొని డిపో అభివృద్ధి కి మీ యొక్క విలువైన సలహా లు,సూచన లు ఇచ్చి డిపో అభివృద్ధి కి సహకరించ గలరని తెలియ జేశారు.మీరు చేయ వలసిన ఫోన్ నెంబర్ 9959226053 డిపో మేనేజర్ తొర్రూర్ డిపో.

# కాజీపేట దర్గా ఉత్సవాలలో పాల్గొన్న జంగా

## మతసామరస్యానికి ప్రతీక అఫ్జల్ బియాబాని దర్గా



కాజీపేట, వాయిస్ టుడే: ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన హజరత్ సయ్యద్ షా అఫ్జల్ బియాబాని దర్గా ఉత్సవాలు గురువారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల మొదటిరోజు సందర్భంగా తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్, ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎథిక్స్ కమిషన్ కన్వీనర్, దక్షిణ భారత ఖోఖో కమిటీ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్గా నిర్వాహకులు రాఘవరెడ్డి కి సంప్రదాయం ప్రకారం ఘన స్వాగతం పలికారు. అనంతరం సంప్రదాయ వాయిద్యాల సంగీతముల నడుమ రాఘవరెడ్డి దర్గాలోని బియబాని సమాది వద్దకు వెళ్ళగా మతపెద్దలు ఫాతెహా చదివి రాఘవరెడ్డి ని ఆశీర్వదించారు. అనంతరం దర్గాలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మతపెద్దలతో ఏర్పాటు చేసిన సమావేశంలో జంగా రాఘవ రెడ్డి మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీక కాజీపేట అఫ్జల్ బియాబాని దర్గా అని అన్నారు. ముస్లిం సహోదరులకు దర్గా ఉత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఉత్సవాలు మూడు రోజులపాటు జరగనున్న నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు,దర్గా ఉత్సవ నిర్వాహకులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. భక్తుల తాకిడిని దృష్టిలో పెట్టుకొని వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు సమకూర్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# బోల్తాపడ్డ లారీ

వాయిస్ టుడే బోయినపల్లి ఆగస్టు 21 : బోయినపల్లి మండల కేంద్రంలోని కల్వర్టు వద్ద ఓ గ్రానైట్ లారీ అదుపుతప్పి బోల్తా పడ్డ సంఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. స్థానిక తెలిపిన వివరాలు ప్రకారం పొదురుపాక నుండి పెగడపల్లి వెళుతున్న గ్రానైట్ లారీ బోయినపల్లి మండల కేంద్రంలోని కల్వర్టు వద్ద అదుపుతప్పి బోల్తా పడ్డది.లారీలో ఉన్న డ్రైవర్ కు ఎలాంటి గాయాలు కాకపోవడంతో స్థానికులు పీల్చుకున్నారు.

# 42వ డివిజన్ బెస్తవాడలోని ఇండ్ల మధ్య చెత్తాచెదారం

- డ్రైనేజీలో పరుపులు, సీసాలు, వాటర్ బాటిల్
- సిపిఎం పార్టీ రంగశాయిపేట ఏరియా కమిటీ సర్వే



వరంగల్ ( వాయిస్ టుడే ) ఆగష్టు 21 : గ్రేటర్ వరంగల్ 42వ డివిజన్లోని బెస్తవాడలో ఇండ్ల మధ్యన చెత్తాచెదారం ఉండడం వలన ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని రంగశాయిపేట ఏరియా కమిటీ సభ్యులు లక్క రమేష్ వాపోయారు. గురువారం రోజున 42వ డివిజన్లోని బెస్తవాడ, కురుమవాడ, కుమ్మరివాడలోని సిపిఎం పార్టీ రంగశాయిపేట ఏరియా కమిటీ ఆధ్వర్యంలో చుక్క ప్రశాంత్ అధ్యక్షతన ఇంటింట సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సర్వేలో ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ రంగశాయిపేట ఏరియా కమిటీ సభ్యుడు లక్క రమేష్ పాల్గొన్నారు.

ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ 42వ డివిజన్లో ఇంటింటి సర్వే నిర్వహించగా ప్రధానంగా బెస్తవాడలోని ఇండ్ల మధ్యన చెత్తాచెదారం నిలిచి ఉండడం వలన వర్షాలకు దోమలు ఎక్కువగా ఉండటం వలన మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ లాంటి జరాల బారిన పడడం జరుగుతుందనీ,దీనివలన స్థానికులు అనారోగ్య పాలవుతున్నారనీ,అదేవిధంగా డ్రైనేజీలో సీసాలు బాటిల్ లో పరుపులు వంటివి డ్రైనేజీలో వేయడం వలన ఎక్కడికి అక్కడ నీరు నిలిచి వరుసగా గత మూడు నాలుగు రోజుల నుండి కురిసిన వర్షాలకు నీరు అంతా కూడా ఇండ్లలోకి వచ్చిందని ప్రజలు వాపోయారు. తక్షణమే స్థానిక ప్రజా ప్రతినిధులు స్థానిక 42వ డివిజన్ కార్పొరేటర్ స్పందించి చెత్తాచెదారాన్ని తొలగించి డ్రైనేజీలను శుభ్రం చేయాలని వారు కోరారు. అదేవిధంగా సర్వేలో భాగంగా చాలామందికి ఇందిరమ్మ ఇండ్లు రాలేదని అదేవిధంగా ఒంటరి మహిళ పెన్షన్లు రాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామన్న ఆరు గ్యారెంటీల పథకాన్ని ప్రభుత్వం అమలు చేయకపోవడం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం మేల్కొని తక్షణమే ప్రజలకు అనుగుణంగా ప్రజా అవసరాలు కనుగుణంగా, ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించాలని, లేని ఎడల పెద్ద ఎత్తున ప్రజా సమస్యల పైన ప్రజలందరూ మమేకమై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రంగశాయిపేట ఏరియా కమిటీ సభ్యులు కృష్ణ, మల్లన్న, సిపిఎం పార్టీ నాయకులు కుమార్, మద్దెల సూరి తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
శుక్రవారం, 22 ఆగష్టు 2025



## రుద్రావికాస్ కుటుంబాన్ని ఆదుకోండి

### అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి

హైదరాబాద్, ఆగస్టు 21: శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా రామంతాపూర్ లో జరిగిన విద్యుత్ ప్రమాదంలో మరణించిన పద్మశాలి కులానికి చెందిన రుద్ర వికాస్ (39) కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. గురువారం నారాయణగూడ లోని పద్మశాలి భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆ కుటుంబంలో రుద్ర వికాస్ తండ్రి గతంలోనే మరణించడంతో ప్రస్తుతం ఆ అత్తా కోడళ్లు ఇద్దరు వితంతువులుగా మారి కడు దయనీయ పరిస్థితుల్లో ఉన్నారని తెలిపారు. రుద్ర వికాస్ కు 9 సంవత్సరాల బాబు, 6 సంవత్సరాల పాప ఉంది. ప్రస్తుతం ఆ కుటుంబం దయనీయ స్థితిలో ఉంది. ఆ కుటుంబానికి రూ.1కోటి ఎక్స్ గ్రేషియాతో పాటు రుద్ర వికాస్ భార్యకు ప్రభుత్వ ఉద్యోగం, తల్లికి ఇందిరమ్మ ఇళ్లు కేటాయించి ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో సంఘం జాతీయ కోశాధికారి కొక్కుల దేవేందర్, ఇటె ప్రభాకర్, గంగాధర్ తిలక్, తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేయాలి

### జిల్లాపంచాయతీ అధికారి ఆశాలత

ముదిగొండ మండలం ఆగస్ట్ 21 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం, ఖానాపురం,పండ్రేగుపల్లి తదితర గ్రామాల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి లబ్ధిదారులకు అవగాహన కల్పించిన జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత మరియు గ్రామాలలో చేపట్టవలసిన పారిశుద్ధ్య కార్యక్రమాలు, జ్వరాల సర్వే, డెంగ్యూ రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, ఇందిరమ్మ ఇండ్లు, ప్రధానమంత్రి ఆవాస యోజన, స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ మొదలగు వాటి పై సమీక్ష నిర్వహించి పురోగతి సాధించుటకు పలు సూచనలను తెలియజేసినారు ఈ కార్యక్రమంలో ముదిగొండ ఎంపీడీవో శ్రీధర్ స్వామి, ఎంపీవో వాల్మీకి కిషోర్, మరియు హౌసింగ్ ఏఈ సతీష్, గ్రామ కార్యదర్శి డి సురేష్, ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ అజ్గర్, సీహెచ్ నాగేశ్వరరావు, పంచాయతీ సిబ్బంది,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షునిగా రంగు రాములు గౌడ్



పెద్దవంగర, ఆగస్టు 22 (వాయిస్ టుడే): బీజేపీకి పదేళ్లకు పైగా సేవలందించిన బొమ్మకల్ గ్రామానికి చెందిన రంగు రాములు గౌడికి కీలక పదవి లభించింది. జనగామ జిల్లా బీజేపీ వైస్ ప్రెసిడెంట్గా రంగు రాములు గౌడ్ను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేశ్ ఉత్తర్వులు జారీ చేశారు. గత 15 సంవత్సరాలుగా మండల, జిల్లా స్థాయిల్లో పార్టీ బలోపేతానికి కృషి చేసిన ఆయనను ఈ కొత్త బాధ్యతకు ఎంపిక చేయడం పట్ల నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. రాములు గౌడ్ నియామకంతో బొమ్మకల్ గ్రామంలో హర్షాతిరేకం వ్యక్తమవుతోంది.

## చదువుకే అధిక ప్రాధాన్యం

నేలకొండపల్లి(ఏదులాపురం): విద్యారంగానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బోదులబండ ఉన్నత పాఠశాలలో పీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు 81 సైకిళ్లను పంపిణీ చేశారు. గువ్వలగూడెం, బుద్ధారంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. చదువుల కోసం పాలేరు నియోజకవర్గంలో రూ.497 కోట్లు కేటాయించామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 7లక్షల కొత్త రేషన్ కార్డులు ఇచ్చామన్నారు. రానున్న ఖరీఫ్‌లోనూ సన్నబియ్యానికి బోనస్ ఇచ్చి తీరుతామన్నారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ వి.సీతారాములు, ఆర్అండ్‌బీ ఎస్ఈ యాకూబ్, పీఆర్ ఎస్ఈ వెంకటరెడ్డి, ఆర్డీఓ నరసింహారావు, పాలేరు నియోజవర్గ ప్రత్యేక అధికారి రమేశ్, ఎంపీడీవో యర్రయ్య, ఎంఈఓ చలపతిరావు, బొర్రా రాజశేఖర్, కొడాలి గోవిందరావు, మామిడి వెంకన్న పాల్గొన్నారు.

## వైద్య కళాశాలలో ప్రవేశాలు ప్రారంభం

ఖమ్మం వైద్యవిభాగం, న్యూస్‌టుడే: ప్రభుత్వ వైద్యకళాశాలలో మొదటి సంవత్సరం ఎంబీబీఎస్ ప్రవేశాలు ప్రారంభమయ్యాయి. ఇటీవల 15శాతం జాతీయ కోటా కింద మొదటి విడత కౌన్సెలింగ్ నిర్వహించారు. రాజస్థాన్, దిల్లీ, కేరళకు చెందిన 13మంది ఖమ్మం కళాశాలను ఎంచుకున్నారు. అందులో ఐదుగురు ఇప్పటికే ప్రవేశాలు తీసుకున్నారు. రెండు, మూడో విడత కౌన్సెలింగ్ ప్రక్రియ త్వరలో జరగనుంది. ఆ తర్వాతే అన్ని సీట్లు భర్తీ అయ్యే అవకాశం ఉందని ప్రిన్సిపల్ శంకర్ తెలిపారు.

# గురుకుల హాస్టల్‌లో సౌకర్యాలు మెరుగ్గా ఉండాలి

### పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### మడికొండలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల తనిఖీ



హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: గురుకుల హాస్టల్ లో సౌకర్యాలు మెరుగ్గా ఉండాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కాజీపేట మండలం మడికొండ శివారులోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలను స్థానిక తహశీల్దార్ బావు సింగ్ ఆధ్వర్యంలో కలెక్టర్ స్నేహ శబరీష్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్లోని డైనింగ్ హాల్, ప్రాంగణం, స్టోర్ రూమ్, తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. హాస్టల్ నిర్వహణకు సంబంధించిన పలు రికార్డులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. కిచెన్ రూమ్ లో కూరగాయలు, పప్పులు, వంట నూనెలు, తదితర నిత్యావసరాలను కలెక్టర్ తనిఖీ చేసి తాజా కూరగాయలు, నాణ్యమైన వంట పదార్థాలను వంటల్లో వినియోగించాలన్నారు. డైనింగ్, వాష్ ఏరియా ఎప్పుడు కూడా పరిశుభ్రంగా ఉండాలన్నారు. తరగతి గదులను పరిశీలించిన కలెక్టర్ ఇంటర్మీడియట్ ఎంపీసీ, బైపీసీ విద్యార్థులతో మాట్లాడారు. ఎంసెట్, నీట్ వంటి పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని కలెక్టర్ విద్యార్థులతో అన్నారు. దీనిపై పలువురు విద్యార్థులు పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే పుస్తకాలు కావాలని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా పోటీ పరీక్షల పుస్తకాలను అందజేస్తానని అన్నారు. విద్యార్థులలో చాలామంది ఇంజినిరింగ్, వైద్య సీట్లను తప్పనిసరిగా సాధించాలన్నారు. అదేవిదంగా ఆర్ట్ రూంలో విద్యార్థులు వేసిన పెయింటింగ్స్ బాగున్నాయని కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయ అధికారి దాసరి ఉమామహేశ్వరి, కాజీపేట ఆర్.ఐ శివ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## అభివృద్ధి చేసేవారికి అండగా నిలవండి: పొంగులేటి

తిరుమలాయపాలెం: అడగకుండానే సంక్షేమ పథకాలందిస్తూ, మరోవైపు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సుబ్లేడు, పిండిప్రోలు గ్రామాల్లో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి గురువారం పర్యటించారు.పాలేరు- మరిపెడ మార్గంలోని గ్రామాల్లో రూ.4.50 కోట్లతో రోడ్ స్లాబు కల్వర్టు నిర్మాణం, రూ.2.18 కోట్లతో నూతన బీటీ రహదారి, సుబ్లేడు నుంచి మాకులతండా వరకు బీటీ రోడ్డుకు రూ.5.25 కోట్లు, పిండిప్రోలు నుంచి కేశవాపురానికి నూతన రహదారి నిర్మాణం కోసం రూ.3.15 కోట్లు, పిండిప్రోలు నుంచి మన్నెగూడెం వరకు రూ.8 కోట్లతో నూతన రహదారి నిర్మాణానికి మంత్రి శంకుస్థాపనలు చేశారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో మారుమూల ప్రాంతాల్లోని రహదారులకు సైతం మోక్షం లభించిందన్నారు. గత ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం రూ.10వేలు అందిస్తే నేడు రూ.12వేలు ఇస్తున్నామన్నారు. పిండిప్రోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలికలకు పీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారు. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. వర్షాలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో పనులు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఆర్అండ్‌బీ ఎస్ఈ యాకోబ్, పీఆర్ ఎస్ఈ వెంకటరెడ్డి, ఆర్డీఓ నరసింహారావు, మద్దినేని స్వర్ణకుమారి, రామసహాయం నరేశ్‌రెడ్డి, చావా శివరామకృష్ణ, కొప్పుల అశోక్, బెల్లం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో వేడుకలు: కలెక్టర్

భువనగిరి: గణేశ్ నవరాత్రి, మిలాద్ ఉన్ నబీ వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకొని జిల్లా ప్రతిష్ఠను పెంచాలని కలెక్టర్ హనుమంతరావు కోరారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో డీసీపీ అక్షాంశ్‌యాదవ్, ఏసీపీ రాహుల్‌రెడ్డి, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, గ్రంథాలయ ఛైర్మన్ అవేజ్ చిస్తీతో కలిసి శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గతేడాది మాదిరిగానే ఈసారి కూడా గణేశ్ నవరాత్రి, మిలాద్ ఉన్ నబీ వెంట వెంటనే వస్తున్నందున భద్రతా పరమైన చర్యలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. గణేశ్ నిమజ్జనం కోసం చెరువు వద్ద సరిపడా సంఖ్యలో క్రేన్లు ఏర్పాటు చేసి, ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో ఆర్డీవో కృష్ణారెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, వివిధశాఖల అధికారులు, గణేశ్ మండలి ప్రతినిధులు, శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నంబర్ ప్లేట్లు అమర్చుతూ.. ఏమార్చుతూ..!

ఒడిశా నుంచి కేరళలోని కొచ్చిన్‌కు గంజాయి తరలిస్తున్న మధ్యప్రదేశ్‌కు చెందిన గ్యాంగ్‌స్టర్లను ఖమ్మం ఆబ్కారీ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం భద్రాద్రి జిల్లా పాల్వంచ సమీపంలో ఇటీవల పట్టుకుంది. నిందితుల వద్ద మరణాయుధాలు లభించటం కలకలం రేపింది. అధికారులు కేసు నమోదుచేసి నిందితులను రిమాండ్‌కు తరలించారు.ఈనాడు డిజిటల్- కొత్తగూడెం, న్యూస్‌టుడే, కొత్తగూడెం నేరవిభాగం: జల్సాలకు అలవాటుపడి విలాసవంతమైన జీవితం గడిపేందుకు గంజాయి సరఫరాను ఎంచుకుంటున్న అక్రమార్కులను ఖమ్మం, భద్రాద్రి జిల్లాల అధికార యంత్రాంగం చాకచక్యంగా పట్టుకుంటోంది. ఆంధ్రా- ఒడిశా సరిహద్దు (ఏఓబీ) నుంచి భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల మీదుగా ఇతర ప్రాంతాలకు తరలించే క్రమంలో పోలీసులకు చిక్కుతున్నారు.

పక్కా సమాచారంతో.. రోజుకో కొత్త అవతారం ఎత్తుతున్న గంజాయి మాఫియా.. ఇతర రాష్ట్రాలకు తరలించేందుకు తమ వాహనాలకు ఆయా రాష్ట్రాలతో కూడిన నంబరు ప్లేట్లను అమర్చుతున్నారు. సరకుతో ఉన్న వాహనాలు చిక్కకుండా ఉండేందుకు కొందరు వ్యక్తులు ఆ వాహనాలకు ముందు ఎస్కార్టుగా వస్తున్నారు. గంజాయి ప్యాకెట్లు కనిపించకుండా వాహనాలను అందుకు అనుగుణంగా తయారు చేయించుకుంటున్నారు. ఖరీదైన కార్లను ఉపయోగిస్తున్నారు. అయినప్పటికీ ఇతర శాఖల సమన్వయంతో అక్రమార్కుల వ్యూహాలను పోలీసులు తిప్పికొడుతున్నారు. పోలీసులకు చిక్కుతున్నా.. గంజాయి తరలింపునకు అడ్డుకట్ట పడకపోవటం ఆందోళన కలిగిస్తోంది.

## మరణంలోనూ వీడని స్నేహబంధం



చింతపల్లి: హైదరాబాద్-నాగార్జునసాగర్ హైవేపై ద్విచక్రవాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టడంతో ఇద్దరు యువకులు మృతిచెందారు. ఈ ఘటన చింతపల్లి మండలం గొడుకొండ్ల గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకటేశ్వరనగర్‌లో బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గొడుకొండ్ల గ్రామానికి చెందిన కొడిదూటి రమేష్, శోభ దంపతులకు కుమారుడు నర్సింహ అలియాస్ బాబు(22) ఉన్నాడు. వెంకటేశ్వరనగర్‌కు చెందిన తల్లోజు బాల్‌రాజు, రజిత దంపతుల పెద్దకుమారుడు సందీప్(23). బాలరాజ్ ఆటో డ్రైవర్‌గా పని చేస్తుండగా.. కుమారుడు సందీప్ హైదరాబాద్‌లో ఆటో డ్రైవర్‌గా ఉంటూ నిత్యం ఇంటికి రాకపోకలు చేస్తున్నాడు. రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని పాత మాల్‌లో ఫలహారం బండ్ల ఊరేగింపు కార్యక్రమంలో స్నేహితులను కలిసేందుకు సందీప్ బుధవారం రాత్రి ఇంటి నుంచి ద్విచక్రవాహనం తీసుకొని నర్సింహాతో కలిసి బయలుదేరాడు. పాత మాల్ వైపు వెళ్తుండగా అదుపుతప్పి డివైడర్ మధ్యలో ఏర్పాటు చేసిన హోర్డింగ్‌కు తగిలి పక్కనే ఉన్న డివైడర్‌ను బలంగా ఢీకొట్టారు. ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎం.రామ్మూర్తి తెలిపారు.

నర్సింహ, సందీప్ ఇద్దరు మంచి స్నేహితులు. ఉదయం ఇద్దరు కలిసే తిరిగి.. రాత్రి జరిగిన ప్రమాదంలో విగతజీవులుగా మారటంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. చేతికి అందిన కుమారులు మృతి చెందటంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు.

## ప్రభుత్వ హాస్టల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ముదిగొండ

### ఎంపీఓ వాల్మీకి కిషోర్







ముదిగొండ మండలం ఆగస్ట్ 21 వాయిస్ టుడే : ముదిగొండ మండల కేంద్రంలో ఉన్న బీసీ బాయ్స్ హాస్టల్ మరియు హాస్టల్ నందు గురువారం ఆకస్మిక తనిఖీ జరిగింది ముదిగొండ మండల ఎంపీఓ వాల్మీకి కిషోర్ గురువారం ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. హాస్టల్ వసతులను, వంట గదులను తనిఖీ చేయడం జరిగినది. పరిశుభ్రం, వైద్య సదుపాయాలు మరియు ఆహార విషయాల గురించి వివిధ విషయాలలో హాస్టల్ వార్డెన్ లను సమాచారం అడిగి తెలుసుకుని విద్యార్థులకు వడ్డించి విద్యార్థులతో పాటు కలిసి భోజనం చేసి, విద్యార్థుల హాజరు పట్టిక, బోజన మెనూను మరియు ఆహార పదార్థాలను పరిశీలించడం జరిగింది.